వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం 16, ఫిబ్రవరి, 2023 16 పేజీలు

## ప్రభుత్వానికి మంచి పేరు రావడంలో ఎంపిడిఓల కృషి ఎంతో ఉంది



డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి 2లో..

ఆ పార్టీతో కలవాలనే ఆలోచన రావడం కూడా నేరమే

# బీఆర్ఎస్‌తో పొత్తు ప్రసక్తే లేదు..!

- కాంగ్రెస్‌పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఉంది
- రాజకీయ స్వార్థం కోసమే పొత్తుల వ్యాఖ్యలు
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : తొమ్మిదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకున్న బీఆర్ఎస్ పార్టీతో ఎట్టిపరిస్థితుల్లో పొత్తు పెట్టుకునేది లేదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తేల్చి చెప్పారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా బుధవారం పాలకుర్తి నియోజకవర్గంలో రేవంత్‌రెడ్డి పాదయాత్ర నిర్వహించారు. తొమ్మిదేళ్లుగా రాష్ట్రాన్ని దోచుకున్న భారత్‌రాష్ట్ర సమితితో ఎట్టిపరిస్థితుల్లో పొత్తుపెట్టుకునేది లేదని రేవంత్ తేల్చి చెప్పారు. కాంగ్రెస్ గెలిచే అవకాశం ఉన్నప్పుడు పొత్తులపై చర్చ అనవసరం అన్నారు. అనేక దుర్మార్గాలు, అక్రమాలు చేసి అనేక మంది కార్యకర్తలను జైళ్లకు పంపించారని, కొన్ని గ్రామాల్లో హత్యలు చేశారని ఆరోపించారు.



2 లో..

## దండాల దయాకర్‌రావు

పాలకుర్తి, ఫిబ్రవరి15 ప్రభాతవార్త : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని హాత్‌సేహాత్ జోడో యాత్రలో భాగంగా మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో జనసభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ అన్నివర్గాల ప్రజలను మోసం చేస్తున్నాడని ఆయన విమర్శించారు.

ఈప్రాంత ఎమ్మెల్యే ఓనమాలు రాస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా

పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

# అమ్మో ఎంపిపి

- ఇటుకలోడు పంపిస్తేనే విద్యుత్ దీపాలు
- పైసలివ్వనందుకు అందకారంలో తండావాసులు
- సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్న ఎంపిపి కమీషన్ల కక్కుర్తి

2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి- వరంగల్: ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో రాష్ట్రష ప్రభుత్వం చిన్న గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా ప్రతి గామపంచాయతీలో కనీస వసతుల కల్పనకు ప్రభుత్వం రూపకల్పన చేస్తుంది. గ్రామంలో త్రాగునీటి వసతి, అంతర్గత రోడ్లు, వీది దీపాల ఏర్పాటుకు నిధులు మంజూరి చేసింది. వీటిని ఆసరాగా చేసుకొని ప్రజల కోసం, ప్రజల చేత ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ప్రజా సంక్షేమాన్ని మరిచి తమ సంక్షేమం కోసం అడ్డదారిలో ప్రయణిస్తున్నారు.



## గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్‌మహారాజ్

16లో..



మహబూబాబాద్,,ప్రభాతవార్త: గిరిజనుల ఆరాద్యదైవం సంత్‌సేవాలాల్ మహారాజ్ అని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. సంత్‌సేవాలాల్ మహరాజ్ 284వ జయంతిని పురస్కరించుకొని బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు

వైఎస్ఆర్ పథకాలు ప్రజల గుండెల్లో

# చిరస్థాయిగా నిలిచాయి

- ప్రజాసమస్యలను ఎత్తిచూపేందుకే పాదయాత్ర
- వైఎస్ఆర్ టీపీ చీఫ్ షర్మిల

పాలకుర్తి, ప్రభాతవార్త : దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాయని అందరు ఆశీర్వదించి గెలిపిస్తే రాజన్న రాజ్యం తెస్తానని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. బుధవారం మండలంలోని శాతాపురం, తొర్రూరు, పాలకుర్తి, దర్దెపల్లి, వావిలాల, నారబోయినగూడెంలో ప్రజాప్రస్థానం పాదయాత్ర చేపట్టారు. ఈసందర్భంగా లక్ష్మీనారాయణ పురం గ్రామ సమీపంలో గౌడ్ తెచ్చిన తాటికల్లు తాగారు.



2 లో..



# బీఆర్ఎస్‌తో పొత్తు ప్రసక్తే లేదు..!



(మొదటి పేజీ తరువాయి..)

ఈ భారస నేతలు అలాంటి పార్టీతో కలవాలనే ఆలోచన రావడం కూడా నేరమే అవుతుందని, కాంగ్రెస్‌పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఉందని, అధికారంలోకి రావడం అన్ని అవకాశాలు ఉన్నాయన్నారు. అలాంటప్పుడు పొత్తులపై చర్చ ఎందుకు అని ప్రశ్నించారు. సర్వేలపై తనకు ఎలాంటి సమాచారం లేదని, నేను ప్రజాక్షేత్రంలో ఉన్నానని, ప్రజల సమస్యలు తీసుకునే పనిలోనే నిమగ్నమైనానని, కొంతమంది నాయకులు వారి విలాసవంతమైన స్వార్థ రాజకీయ ప్రయోజనాలకోసం ఏసీ గదుల్లో కూర్చొని ఎలాంటి వ్యాఖ్యలు చేయ్యొద్దు అన్నారు. అభ్యర్థులు ఎవరు..? ముందస్తు ఎన్నికలు వస్తాయా..? లేదా అనే విషయాలు ఎవరికీ తెలియదని, ఒక అస్పష్టమైన వాతావరణం రాష్ట్రంలో ఉన్నప్పుడు ఏ సర్వే ఏజెన్సీ కూడా స్పష్టంగా ఏమీ చెప్పలేదన్నారు. అలా ఎవరైనా చెబితే అది కేవలం వారి వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే అవుతుందన్నారు. ఇలాంటి చర్చలతో తమకు ఎలాంటి ప్రయోజనం లేదని, రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితుల్లో భారాస ఓట్ల శాతం 38శాతానికి పడిపోగా కాంగ్రెస్ 28నుంచి 30శాతానికి పెరిగిందన్నారు. బీజేపీది 7నుంచి 11శాతంగా ఉందని, ఓట్ల శాతం ప్రజలు ఎవరివైపు ఉన్నారు అనే అంశాలపై కొన్ని అంచనాలు వచ్చాయే తప్ప ఏ పార్టీకి ఎన్నిసీట్లు వస్తాయనే విషయంలో ఎలాంటి స్పష్టత లేదని, పార్టీకి అధిష్టానం అన్ని అంశాలను గమనిస్తుందని, ప్రతీ విషయాన్ని పరిగణలోకి తీసుకుంటుందన్నారు. ఇక బీజేపీ గురించి చెబితే బోడిగుండు మీద బొచ్చు వచ్చేది లేదు.. తెలంగాణలో బీజేపీ వచ్చేది లేదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు.

# దండాల దయాకర్‌రావు

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ శిలాశాసనం తెలంగాణ రాష్ట్రమని జేఏసీ జెండాలు కట్టుకుని తెలంగాణకోసం పోరాటం చేస్తే తెలంగాణ రాష్ట్రం ఎవడి పాలనలో ఏలుతున్నాడో అందరు గమనించాలని ఆయన అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం ఉందని ఏ నియోజకవర్గంలో కూడా లేని చరిత్ర టీనేజర్ కనుక ఉందని అన్నారు. బొమ్మెర, పాలకుర్తి, వల్మిడి గ్రామాలకు చరిత్ర ఉందన్నారు. ఈ ప్రాంతంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విస్నూర్ గడీలను బద్దలు కొట్టిన చరిత్ర ఉందని గుర్తుచేశారు. నక్సల్బరీ నక్సల్ బరిలో ఎర్రంరెడినడ సంతోష్ రైతుల కోసం గిరిజనుల కోసం ఆదివాసీల విముక్తికోసం పౌరుషం కలిగిన ఈ గడ్డ అని అన్నారు. ఈ ప్రాంతానికిచెందిన ఎమ్మెల్యే ఓనమాలు, ఏబీసీడీలను రాసి తనకు చూపిస్తే రాజకీయాలనుంచి తప్పుకుంటానని ఆయన అన్నారు. గత ఎనినకల్లో బావ బావను వెన్నుపోటు పొడిచిన దగుల్బాజీ దయాకర్‌రావును సుధాకర్‌రావుల కథనం చేశాడని ఆయన విమర్శించారు. 2014లో దగాకు కేసీఆర్‌ను, కేసీఆర్‌కు సహకరించి ఫ్లోర్ లీడర్‌గా రాజకీయంగా ఎదిగిన దయాకర్‌రావు చంద్రబాబును మోసంచేసి దుర్మార్గుడుగా మారాడని ఆయన విమర్శించారు. దయాకర్‌రావు ధరణి ఫోటోల ద్వారా బినామీపేర్లతో వందలకోట్లు సంపాదించుకున్నాడని ఆయన ఆరోపించారు. దండాలు చేస్తున్న దయాకర్‌రావును రాబోయే ఎన్నికల్లో ప్రజలు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సోనియాగాంధీ రెండురాష్ట్రాల్లో ప్రభుత్వం అధికారం కోల్పోతుందన్నా కూడా రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత సోనియాగాంధీకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమానికి కృషి పరిష్కారం కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రజాసమస్యలను పరిష్కరిస్తుందని ఆయన తెలిపారు. పాలకుర్తిలోని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తొలగించేందుకు కుట్రలు చేస్తున్నారని అలాంటి కుట్రలను సాగనివ్వమని రాజీవ్‌గాంధీని ముట్టుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పాలకుర్తిలో వికలాంగుడు నాగరాజును తాను కలిశానని ఉద్యోగం ఇస్తానని కేయూలోకి వెళ్లితే తాను ఉద్యోగం పొందలేదని ఆవేదన వ్యక్తంచేశారని తెలిపారన్నారు. మంత్రి దయాకర్‌రావు దగ్గరికి వెళ్లితే తనను ఇంటినుంచి గెంటివేశారని నాగరాజు తనకు చెప్పాడని గుర్తుచేశారు. తెలంగాణలో ఒక్కసారి అవకాశం ఇవ్వండి పదినెలలు కష్టపడి కార్యకర్తలు పనిచేస్తే పదిసంవత్సరాలు పనులు చేసుకోవచ్చని ఆయన సూచించారు. పాలకుర్తిలో గెలిపించి రాష్ట్రంలో వందసీట్లు వచ్చేందుకు సహకారం చేయాలని ఆయన సూచించారు. తెలంగాణ ఏర్పాటుకోసం సోనియాగాంధీని ఒప్పించేందుకు జానారెడ్డిని పిలిచి ఒప్పించామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు జంగారాఘవరెడ్డి, మాజీ ఎంపీ సిరిసిల్లరాజయ్య, తుమ్మసాంబయ్య, డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్, రాపాక సత్యనారాయణ, కుమారస్వామి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీనాయకులు పాల్గొన్నారు.





# అమ్మో ఎంపిపి

(మొదటి పేజీ తరువాయి..)

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఎంపిపి ఓ సర్పంచ్ నుంచి వీధి దీపాల కోసం అడ్డుపడుతూ తనను ప్రసన్నం చేసుకోవాలని హుకుం జారి చేసిన వీడియో చెక్కర్లు కొడుతుంది.

**వివరాలు ఇలా ఉన్నాయి...**

చెన్నారావుపేట మండలం తోపనగడ్డతండాలో వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో మహిళలు వృద్దులు రోడ్లపైకి రాలేక పోతున్నారు. తండాలో వీది దీపాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు సర్పంచ్ శ్రీనివాస్‌ను కోరారు. గ్రామపంచాయతీల్లో వీది దీపాల ఏర్పాటుకు కాంట్రాక్టర్లకు అప్పగించడంతో సమస్య మొదలైంది. తమ తండాలో వీది దీపాలు ఏర్పాటు చేయాలని సర్పంచ్ కాంట్రాక్టర్‌ను కోరగా దాటవేస్తున్నారు. తండావాసులు సర్పంచ్‌పై వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఆగ్రహం వ్యక్తం చేయడంతో కాంట్రాక్టర్‌ను సర్పంచ్ నిలదీశారు. దీంతో కాంట్రాక్టర్ అసలు విషయాన్ని సవివరంగా సర్పంచ్‌కు వివరించారు. తండాలో వీధి దీపాలు ఏర్పాటు చేయకుండా ఎంపిపి విజేందర్ అడ్డుకుంటున్నారని వారు తెలిపారు. సర్పంచ్ ఎంపిపి ఫోన్ చేసి మాట్లాడగా కాసులు ఇస్తేనే వీది దూపాలు ఏర్పాటు చేయిస్తానని తేల్చి చెప్పాడు. డబ్బులు ఇవ్వని పక్షంలో రెండు లోడ్‌ల ఇటుకను పంపించాలని డిమాండ్ చేసినా ఆడియో చెక్కర్లు కొడుతుంది. సర్పంచ్ డబ్బులు లేవు గ్రామస్తులు ఇబ్బందులు పెడుతున్నారని వాపోగా ఒక్కలోడ్ అయినా పంపించాలని లేనిచో వీది దీపాల ఏర్పాటు జరుగదని బదులు ఇచ్చారు.

**రోజు రోజుకు పెరుగుతున్న ఎంపిపి ఆగడాలు...**

ప్రజలకు సేవ చేస్తాడని నమ్మకంతో ఎంపిపిని ఎన్నుకుంటే ప్రజలను, అధికారులను దోచుకుంటున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి పనిలో తనకు వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు బాదిత ప్రజలు తెలిపారు. వృద్ధాప్య ఫించన్ కార్డుల పంపిణిలో లబ్ధిదారుల నుంచి రూపాయలు ఐదు వేలు వసూలు చేశాడన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల అధికారులతో కూడా దురుసుగా ప్రవర్తిస్తున్నారు. ఓ మండల అధికారి ద్విచక్ర వాహనాన్ని కూడా తీసుకొని ఇబ్బందులకు గురి చేశాడు. ఎస్సీ కార్పొరేషన్ ఎంపికలో కూడా లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేశారు. మండల కేంద్రంలో ఓ వెంచర్ యజమానిని కూడా బెదిరించి డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పంచాయతీ కార్యదర్శుల వద్ద రికార్డుల పరిశీలనతో రూపాయలు ఐదు వేల నుంచి పదివేలకు వసూలు చేసినట్లు వినికిడి. పంచాయతీల పేరుతో ప్రజలను ఇబ్బంది పెడుతూ అధికార బలంతో ప్రజలను అధికారులను ప్రజా ప్రతినిధులను తీవ్రంగా హింసిస్తున్నట్లు ఇటీవల వార్తలు వినిపిస్తున్నాయి.

**చర్యలు తీసుకునే వారు లేకా...**

అధికార పార్టీ అండదండలతో ఇబ్బంది పెడుతున్న ఎంపిపిపై చర్యలు తీసుకునే వారు లేరు. అతనిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రాభోయే రోజుల్లో ఆయన ఇబ్బందులు పెరగకుండా ప్రజలను కాపాడాలని పలువురు కోరుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయన చేస్తున్న ఆగడాలను అరికట్టాలని పలువురు మొరపెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారని ఆయన అక్రమాలకు గురైన ప్రజలు అధికారులు, ప్రజా ప్రతినిధుల ఆశ.

# ప్రభుత్వానికి మంచి పేరు రావడంలో ఎంపివోల కృషి ఎంతో ఉంది

## ఎంపివోల సంఘం డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

తెలంగాణ ఉద్యమంతో పాటు రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ప్రభుత్వానికి మంచి పేరు తేవడంలో ఎంపివోల పాత్ర కృషి ఎంతో ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఇవ్వాళ మన గ్రామాలు దేశంలోనే అగ్రగామిగా నిలిచి, అనేక అవార్డులు రావడంతోనూ ఎంపీవోల కృషిని మరువలేనన్నారు. అలాగే పంచాయతీ రాజ్‌శాఖకు మంచి పేరు తెచ్చిపెట్టారని అభినందించారు. గ్రామాలను అభివృద్ధి పరచడంలో, పరిశుభ్రంగా ఉంచడంలో, ఉపాధిహామి పనుల్లో అనేక విధాలుగా వాళ్ల పని చేస్తున్నారని, ప్రభుత్వానికి మంచి పేరు తెస్తున్నారని మంత్రి చెప్పారు. ఎంపివోల సమస్యలు ఏమైనా ఉంటే వాటిని సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తామని మంత్రి చెప్పారు. వరంగల్ హనుమకొండ మంత్రి క్యాంపు కార్యాలయంలో ఎంపివోల సంఘం క్యాలెండర్ డైరిని మంత్రి ఎర్రబెల్లి బుదవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వారిని సంఘాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపివోల సంఘం నాయకులు శేషు తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్

## జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య



**ములుగు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :**

బంజారాల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహరాజ్ అన్ని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. ములుగు మండంలోని దేవగిరిపట్నం గ్రామంలో బుధవారం సంత్ సేవాలాల్ 284 వ జయంతి కార్యక్రమం నిర్వహించగా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బంజారాలు ప్రత్యేక సంస్కృతి సాంప్రదాయాలు కలిగి ఉంటారని తెలిపారు. బంజారాలు తమ సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడుతూ భవిశ్యత్ తరాలకు అందించాలని కోరారు. బంజార జాతి బిడ్డలు ఉన్నత చదువులు చదువుకొని సేవాలాల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సీతక్క, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, దేవాలయం పూజారి కిషన్ నాయక్, బంజారా సేవా సంఘం నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ పథకాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాయి

(మొదటి పేజీ తరువాయి..)

అనంతరం మండల కేంద్రంలోరాజీవ్ చౌరస్తాలో జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు విస్మరించారన్నారు. తెలంగాణలో ఏ వర్గానికి న్యాయం చేయడంలేదని, గ్రామాలలో సర్పంచ్‌లకు నిధులు ఇవ్వక ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. నియోజకవర్గానికి వైఎస్ఆర్ హయాంలో 70వేల ఎకరాలకు నీళ్ల ఇవ్వాలని అనుకున్నారన్నారు. చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్‌లకు అనుమతులు ఇచ్చారని, వైఎస్ఆర్ హాయంలో ప్రారంభమైన ఈ రిజర్వాయర్లను ఇప్పటికి పూర్తిచేయలేదన్నారు. వైఎస్ఆర్‌ను పాలకుర్తి ప్రజలు ఇంకా గుర్తు పెట్టుకునే ఉన్నారన్నారు. రుణమాఫీ అని, సున్నావడ్డీకే రుణాలు, ఉచిత విద్య, ఇంటికో ఉద్యోగం, డబుల్‌బెడ్‌రూంలు, మూడు ఎకరాల భూమి, మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్లు అని సీఎం కేసీఆర్ మోసంచేశారన్నారు. మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని కేసీఆర్ చేతిలో పెడితే నాలుగులక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపించారు. బంగారు తెలంగాణ అని చెప్పి బార్ల తెలంగాణగా మార్చారని, కేసీఆర్ కొడుకు, బిడ్డ, అల్లుడు, ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలకు తప్పఎవరు బాగుపడలేదన్నారు. మంచోడు అనుకుంటే కేసీఆర్ మంచం కోళ్ల ఎత్తుకపోయాడని, ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని పచ్చి అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. ప్రజల సమస్యలు ఎత్తిచూపిస్తు పాదయాత్ర చేస్తున్నామన్నారు. కాంగ్రెస్‌లో గెలిచి అందరూ కేసీఆర్‌కు అమ్ముడుపోయారని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# హత్ సే హత్ జూడో యాత్రను జయప్రదం చేయాలి

నర్సంపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

హత్‌సే హత్ జూడో యాత్రను ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కమిటీ సమావేశం పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ఓబీసీ సెల్ చైర్మన్ ఒర్సు తిరుపతి మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో 16న(నేడు,రేపు) పోచమ్మ కాలనీ సంజయ్ గాంధీ నగర్, నెహ్రూ నగర్, ద్వారక పేట శాంతి నగర్, ద్వారక పేటలో 17న సర్వాపురం,ఖానాపురం రోడ్డు ఎల్లమ్మ గుడి నుండి సర్వాపురం,వడ్డెర కాలనీ,వల్లభ్ నగర్ ఎస్సీ కాలనీ మార్కండేయ నగర్ కమలాపురం జరగబోయే హాత్ సే హాత్ జూడో యాత్రలో నర్సంపేట మాజీ శాససనసభ్యులు,ఏఐసీసీ సభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని ప్రజల చేయితో చేయి కలుపుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకుంటారని కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,అనుబంధ సంఘాల నాయకులు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, ములకల వినోద సాంబయ్య, మెరుగు సాంబయ్య, మాజీ ఎంపీటీసీ పేరం బాబురావు, ముత్తినేని వెంకన్న, యూత్ ప్రెసిడెంట్ ముల్కల మనీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం నరేందర్, చంద్రమౌళి, ప్రతాపరెడ్డి, పద్మాబాయి, ఆడెపు రమాదేవి, నూనె పద్మ, కాంగ్రెస్ పార్టీ 24 డివిజన్లో అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రతి రోజు 150మందికి కంటి పరీక్షలు చేయాలి



దుగ్గొండి, ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త

ప్రతి రోజు 150మందికి తగ్గకుండా కంటి పరీక్షలు చేయాలని జిల్లా కీటక జనిత అధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. మండలంలోని పొనకల్ కంటివెలుగు శిబిరాన్ని ఆకస్మికంగా బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరానికి 150 నుండి 200 తగ్గకుండా సిబ్బంది వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఆశా కార్యకర్తలు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి కంటివెలుగును గూర్చి అవగాహన పరిచి శిబిరానికి ప్రజలు వచ్చే విధంగా చేయాలన్నారు. అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చే విధంగా సిబ్బంది నిరంతరం పాటుపడాలన్నారు. అంధత్వాన్ని నివారించేందుకు కంటి వెలుగు శిబిరాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిందన్నారు. కళ్లల్లో నలకలు పడకుండా చూసుకోవాలన్నారు. కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు విజయ్‌కుమార్, హుస్సేన్, కంటివెలుగు సూపర్‌వైజర్ గొడిశాల భాస్కర్ గౌడ్, ఆప్తాలిక్ వేణుగోపాల్, ఏఎన్ఎం రజిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా దుగ్గొండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కీటక జనిత వ్యాధుల అధికారి డాక్టర్ మధుసూధన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రిజిస్టర్‌ను ఓపీ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యే విధంగా సిబ్బంది కృషి చేయాలన్నారు. గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు. చిన్నపిల్లలకు టీకాల నమోదు కార్యక్రమం చేయాలన్నారు. కంటివెలుగు శిబిరాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌రాజ్, హెచ్ఇవో సాంబయ్యలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం..!

**-గాయాలతో బయట పడిన మరొక నలుగురు -కారణం హైదరబాదన వెళ్ళి వస్తున్న దుర్గటన -తాడ్వాయి మండల నివాసులు, పసరలో విదులు నిర్వహన -బోలేరో వాహనం డికొట్టక డివైడర్‌ను గుద్దిన కారు -ఐదుగురిలో ఇద్దరికి తీవ్ర గాయాలు ఒకరు మృతి**



తాడ్వాయి, ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మణం చెందగా మరొక నలుగురుకి గాయాలుపడిన సంఘటన మంగళవారం రోజు తాడ్వాయి మండలం గ్రామాలను కన్నిటి పర్యంతం చేసింది. ప్రయాణికుల గగనం ప్రకారం తాడ్వాయి మండల పరిధిలోని వీరపురం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు, పసర గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కారులో హైదరాబాద్‌లో వెళ్లి తిరిగివస్తున్న క్రమంలో వెనుకగా బోలేరో వాహనం కారును డికోట్టింది. ఈ క్రమంలో కారు ముందు భాగంలో డివైడర్‌ను కారు డికొనగా కారులో ప్రయాణిస్తున్న ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. చాప బాబు దొర, మనుగంటి రమేష్‌బాబు, చాప లక్ష్మీ, నాలి జయమ్మ, బీజిలి విజయ వీళ్లను అంబులెన్స్‌లో వరంగల్‌లోని గార్డెన్ హాస్పటల్‌కి తరలించారు. ఐదుగురిలో ఇద్దరి పరిస్థితి అందోళన క్రమంగా ఉంది. బుధవారం మధ్యహ్నం ఐదుగురిలో నలి జయమ్మ ఉపాధ్యాయురాలు మృతి చెందింది. తాడ్వాయి మండలానికి చెందిన ఇద్దరు, పసర గ్రామానికి చెందిన ముగ్గురు ఉండటంతో వీరపురం గ్రామంలో, పసర గ్రామంలో విశాదవాయాలు నెలకొన్నాయి. నలి జయమ్మ దుర్మాణం చెందడం వలన వీరపురం శోకసముద్రంలో మునిగింది. దామరవాయి గ్రామంలో 5 సంవత్సరాల పాటు హెడ్మస్టార్ విధులు నిర్వహించారు. గత ఏడాది క్రితమే ఉపాధ్యాయ బదిలీలో పసరకి వెళ్లారు. మిగత ముగ్గురు ఉపాధ్యాయులు పసర సమీప గ్రామంలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. గాయపడ్డావారిలో ముగ్గురు చాప బాబు దొరతో పాటు ఇద్దరు గాయాల పాలయ్యరు.

# చిన్నరామచర్లలలో శక్తికేంద్ర కార్నర్

బచ్చన్నపేట, ఫిబ్రవరి15 ప్రభాతవార్త :

మండలంలోని చిన్నరామచర్ల గ్రామంలో శక్తికేంద్ర కార్నర్ మీటింగ్‌లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డి, బూత్ అధ్యక్షులు మంత్రి కరుణాకర్, పాతూరి కరుణాకర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, యువమోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఈర్ల నవీన్‌కుమార్, జనగామ జిల్లా మైనార్టీ మోర్చ అధ్యక్షులు అఫ్జల్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు, మండల ఉపాధ్యక్షుడు పోతుల వెంకటేష్, గుడికందుల యాదగిరి, జలేందర్, రమేష్, ఉమేష్, మహిపాల్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# మృతిడి కుటుంబానికి ఆర్థిక సహయం అందించిన మిత్రులు



నర్సంపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

ముత్యం నవీన్ మరణించగా వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం మిత్రులు అందించారు.ముగ్దుంపురం గ్రామంలోని ముత్యం నవీన్ అకాల మరణం చెందగా గ్రామంలోని మిత్రులందరూ కలిసి తమ వంతుగా 13,500 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేశారు.ఆర్థిక సాయం చేసినవారు గౌరబోయిన విక్రమ్, పెండ్యాల విజయ్, మండ కార్తిక్ గౌడ్, కోల రవి, గుర్రాల భాస్కర్, బాదం ప్రభాకర్, అన్నబోయిన మోహన్, కోల రమేష్, కోల వికాస్, గుల సుధాకర్, గొర్రె ఉపేందర్, చింతకాయల రాకేష్, తాడం రాజు, గొడుగు రాజు, కోల రమేష్, కోల సంతోష్, కోల రాజు, ముద్రబోయిన రమేష్, చింతకాయల సతీష్, కోల రాజేంద్రప్రసాద్, కోల అశోక్, భీమగాని రవి, ఎల్లబోయిన కుమారస్వామి, సింగం శ్రీనివాస్, బాదం ప్రభాకర్, గౌరబోయిన సాంబయ్య, కోల కుమారస్వామి, తోట స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పెద్ది



ఖానాపురం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

మండలంలోని నాజితండాలో కంటివెలుగు 2 కార్యక్రమాన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. జనవరి 18న ఖమ్మంలో ముగ్గురు ముఖ్యమంత్రులతో కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారికంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాడని అన్నారు. నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు చికిత్స శిబిరాలను ప్రత్యక్ష్యంగా నేనే పర్యవేక్షిస్తున్నానని అన్నారు. ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, జడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, సర్పంచ్ బాలకిషన్‌తో పాటు వైద్యాధికారులు పాల్గొన్నారు.

పరకాల వార్త

# ప్రజా సంక్షేమం బిజెపితోనే సాధ్యం

## నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి

పరకాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం బిజెపితోనే సాధ్యమని ఆ పార్టీ పరకాల నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి అన్నారు. బుదవారం పరకాల మండలం పోరాం గ్రామంలో బిజెపి ప్రజాగోష బిజెపి భరోసా కార్నర్ సమావేశం భారతీయ జనతా పార్టీ శక్తి కేంద్ర ఇంచార్జి కొయ్యడ రమేష్, బిజెపి మండల అధ్యక్షులు పుట్టా రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకం పేద ప్రజలకు 1200 రకాల జబ్బులను నయం చేయడానికి ఉపయోపగుడుతుందన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు అందకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు.



ప్రధానమంత్రి నరేంద్రమోడి సుపరిపాలనలో బడుగు, బలహీణ వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ 19 రాష్ట్రాలలో బిజెపి ప్రభుత్వం కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే సాధ్యమన్నారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఇల్లులేని ప్రతి తెల్ల రేషన్ కార్డు దారునికి డబుల్ బెడ్‌రూమ్ ఇవ్వాలని ఇవ్వని పక్షంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి నిరుపేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇండ్లు నిర్మిస్తామని చెప్పారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హుస్నాబాద్ నియోజకవర్గం ప్రబారి గుజ్జ సత్యనారాయణరావు, పరకాల మండల ఇంచార్జి హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న ప్రసాంగించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు సలేంద్ర భాస్కర్, బిజేవైఎం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల దేవరాజ్, కిసాన్ మోర్చా హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మిడి మహేందర్‌రెడ్డి, పరకాల మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు కోర్నె శ్రీలత, తాళ్ల రాజేందర్, మామిడి కార్తీక్, తాళ్ల స్వయ్య, కోరె శ్రీనివాస్, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శించిన బీఆర్ఎస్ నేతలు

పరకాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



పట్టణంలోని మృతి చెందిన కుటుంబాలను బుదవారం మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను నేతలు పరామర్శించారు. పరకాల పట్టణానికి చెందిన స్వాతంత్ర్య సమయయోధుడు పోరండ్ల జనగ్నాథం(90), సెంట్రింగ్ మేస్త్రీ చుక్క రాజు(42) మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించి, ప్రార్థీవదేహాలకు పూలమాలలు వేసి, నివాళ్లు అర్పించారు. ఆయా కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్, కుమార్, పిఏసిఎస్ మాదారం చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి, బీఆర్ఎస్ పరకాల పట్టణ సీనియర్ నాయకులు శనిరగపు నవీన్, బొచ్చు భాస్కర్, బొచ్చు జితేందర్, బొచ్చు వెంకటేష్, చెరిపెల్లి శంకర్, మంద విజేందర్, మేకల వినయ్, మిత్రులు నంద రాజునాయక్, బేత ఐలయ్య, ఆకునూరి అవినాష్, బొట్ల లింగన్న, సిలువేరు మనోహర్‌లు పాల్గొన్నారు.

# పరకాలలో సబ్ కోర్టు కోసం కృషి చేస్తా

## పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



పరకాల రెవిన్యూ డివిజన్ కేంద్రంలో కోర్టు ఏర్పాటుకు కృషి చేస్తానని పరకాల శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి న్యాయవాదులకు హామి ఇచ్చారు. ఈ మేరకు బుదవారం హన్మకొండలోని ఆయన నివాసంలో పరకాల న్యాయవాదులు, ఎమ్మెల్యేను కలిసి వివరించగా ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లి సబ్‌కోర్టు మంజూరు చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేరుగు శ్రీనివాస్, న్యాయవాదులు పున్నం రాజిరెడ్డి, గట్ల విజయపాల్‌రెడ్డి, ఒంటేరు రాజమౌళి, వెంకటరమణ, నరేష్‌రెడ్డి, రాజేందర్, మహేందర్, శ్రావణ్, కుమార్, వేణు, శంకర్, రాహుల్, విక్రమ్, దళిత బంధు జిల్లా కోఆర్డినేటర్ సోదా రామకృష్ణ పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి

రాయపర్తి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



మండలం లోని కొండూరు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు రామస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగలు పరామర్శించి చిత్రపటానికి పూలమాల నివాళ్లర్పించారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ

పర్వతగిరి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ లూనావత్ కమలా పంతులు ప్రారంభించారు. బుధవారం అడ్డబాట తండా పంచాయతీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ లూనావత్ కమలా పంతులు జిల్లా కో ఆపరేట్ సభ్యులు మహమ్మద్ సర్వర్ సర్పంచ్ ప్రమీల గోపిలతో ప్రారంభించారు. కంటి వెలుగు కార్యక్రమం పేద ప్రజల వరమని వారన్నారు. కావున ప్రతి ఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా ఎంపీపీ కమలాపంతులు బంజారా వేషదారణలో ప్రత్యేకంగా అందరినీ ఆకర్షించారు. కొందరికి పరీక్షల అనంతరం కంటి అద్దాలు ఎంపీపీ, జెడ్పి కో ఆప్షన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటరామిరెడ్డి, వైద్యాధికారి, వైద్య సిబ్బంది, మల్టీ వర్కర్స్ తదితరులు మండల ఎస్టీ సెల్ కార్యదర్శి కిషన్ నాయక్, గ్రామస్తులు, రోగులు హాజరయ్యారు.

# బాదిత కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

రాయపర్తి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



మండలంలోని కొందూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వర్ధన్నపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండె రామస్వామి ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుదవారం వారి దశదిన కర్మలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పాల్గొని వారి చిత్రపటానికి నివాళ్లర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, ఫ్యాక్స్ చైర్మన్ కుందూరు రామచంద్రరారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, ఉందాటి సతీష్, ఎంపిటీసీల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఐత రాంచందర్, టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఎలమంచి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ యాదగిరిరెడ్డి, మండల కోఆప్షన్ సబ్యులు అశ్రఫ్, పాషా, కొమ్ము రాజు, యూత్ నాయకులు సంకినేని ఏళ్లస్వామి, చందు రాముయాదవ్, పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌ను నమ్మే స్థితిలో ప్రజలు లేరు

## అన్నీ వర్గాల ప్రజలను వంచించిన కేసిఆర్ మాజీ శాసన సభ్యుడు మొలుగూరి బిక్షపతి

పరకాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

తెలంగాణ సెంటిమెంట్‌లతో అధికారంలోకి వచ్చిన తెలంగాణ రాష్ట్ర సమితి తెలంగాణ పదాన్ని ఉచ్చరించడానికి సైతం అంగీకరించకపోవడం శోచనీయమని, బారాసను నమ్మే స్థితిలో ప్రజలు లేరని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. బుదవారం బిజెపి పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రజాగోస బిజెపి భరోసా స్ట్రీట్ కర్నార్ సమావేశం 36,37 శక్తి కేంద్ర ఇంచార్జి సంఘ పురుషోత్తం అధ్యక్షతన మాదారం దళిత కాలనీలో బూత్ అధ్యక్షులు ముత్యాల దేవేందర్, దాసరి వెంకటేశ్వర్లు, మంద రమేశ్వర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మొలుగూరి బిక్షపతి హాజరై మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధనలో 1200 మంది బలిదానాలతో ఏర్పడ్డ



రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. రాష్ట్రం ఏర్పడితే నిరుద్యోగులందరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామి ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ తన కుటుంబాలకు మాత్రమే అధికారాలు ఇచ్చి ఇచ్చిన హామిని మాత్రం తుంగలో తొక్కారన్నారు. గతంలో పరకాల మాజీ శాసన సభ్యులు ఒంటేరు జయపాల్ బిజెపి ఎమ్మెల్యేగా ఉన్న హయాంలో మాదారం కాలనీ ఏర్పాటు చేశారని, రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా అధికార పార్టీలో కొనసాగుతున్న చల్లా దర్మారెడ్డి మాదారం కాలనీకి చెందిన బిక్షపతి ఎంతో చూపించాలని మొలగూరి డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడ్డ నాడు 16వేల కోట్ల నిధులతో ఉన్న రాష్ట్ర ఖజానాను ఇప్పుడు ఐదు లక్షల కోట్ల రూపాయలు అప్పులు ఈ ప్రజలపై మోపిన ఘనత కేసిఆర్‌కే దక్కిందన్నారు. రాష్ట్రంలో వీధి వీధినా బెల్ట్‌షాపులతో రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణ రాష్ట్రంగా మార్చిన ఘనత కేసిఆర్‌కే దక్కిందన్నారు. పొరుగు ఉన్న హుజురాబాద్ ఉప ఎన్నికలలో ఓటుకే పదివేల రూపాయలు దళితులందరికీ పది లక్షలు దళిత బందు కింద పదిలక్షల రూపాయలు ఇచ్చిన ధర్మారెడ్డి పరకాల నియోజకవర్గంలో దళితులందరికీ ఇచ్చిన తర్వాత దళిత కాలనీలో ఓట్లు అడగాలని చెప్పారు. అనంతరం డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెటో దళితులకు 15 శాతం నిధులు 45000 కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉండగా ఇంత వరకు ఎంత మేరకు ఖర్చు చేశారనీ తెలియజేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ప్రభారి దేవునూరి మేఘనాత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పి జయంత్‌లాల్, మున్సిపల్ మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, దూబాసి వెంకటస్వామి, పరకాల ఇంచార్జి మేకల రాజవీరు, కౌన్సిలర్లు కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, ధర్నా నారాయణదాసుల పాలకుర్తి తిరుపతి, బలబద్ర రాజు, బాసాని సోమరాజు, మెంతుల సురేష్, మిడిదొడ్డి నరేష్, అల్లె నరేష్, పైండ్ల రంజిత్, బూర వెంకటేశ్వర్లు, రాము తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి

**- ట్రాష మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరి అరవింద్‌కుమార్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరి అరవింద్‌కుమార్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఆయన హన్మకొండ కలెక్టరేట్‌లో హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, భూపాలపల్లి, ఖమ్మం జిల్లాలకు సంబంధించి జీవో నంబర్ 58, 59 ప్రభుత్వ భూముల క్రమబద్దీకరణ, పలు పథకాల క్రింద కొనసాగుతున్న అభివృద్ధి పనులు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ అంశాల మీద కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, మున్సిపల్, రెవిన్యూ, సంబందించిన అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ భూముల క్రమబద్దీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం గత డిసెంబర్‌లో జారీ చేసిన జీవో నంబర్ 58, 59కి అనుగుణంగా భుములు అసైన్‌మెంట్, క్రమబద్దీకరణ, హక్కుల బదలాయింపును పాదర్శకంగా చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు కోరిన విధంగా ప్రతి మున్సిపాలిటీ పది అంశాలను ఖచ్చితంగా చేయాలన్నారు. టీయుఎఫ్ఐడీసీ పథకం క్రింద ప్రతి మున్సి పాలిటీలకు నిధులు మంజూరు చేయడం జరిగి ందని ఈ నిధులను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చేయాలని అన్నారు. అమృత్ పట్టణ ప్రగతి జనరల్ ఫండ్, ఎస్‌డిఎఫ్, సీఎం అసురన్స్ పథకాల క్రింద సాగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్త మున్సిపాలిటి చట్టం ప్రకారం బడ్జెట్‌లో కేటాయించిన పది శాతం నిధులను ఖచ్చితంగా గ్రీనరీ, పట్టణ సుందరీకరణకు విని యోగించాలని అన్నారు. పట్టణాలలో సెంట్రల్ మెడియాన్స్, ఫుట్‌పాత్స్, స్ట్రీట్ లైట్స్ అంతర్గత రహదారులతో సర్వాంగ సుందరంగా తీర్చిది ద్దుటకు అంకితభావంతో కృషి చేయాలన్నారు. అనంతరం అరవింద్ కుమార్, మినీ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నగర మేయర్ గుండు సుధారాణి, హన్మకొండ, వరంగల్ కలెక్టర్లు సిక్తా పట్నాయక్, డా.గోపి, జిడబ్ల్యుఎంసీ కమీషనర్ ప్రావీణ్యలతో కలిసి మంచినీటి సరఫరా, ఫ్లడ్ యాక్షన్ ప్లాన్, మినీ స్టేడీయాల ఏర్పాటు కాళోజి కళాక్షేత్రం వరంగల్, బస్‌స్టేషన్‌ల నవీకరణ స్మార్ట్ సిటీ పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో మహబూబాబాద్, వరంగల్, భూపాలపల్లి, ఖమ్మం అదనపు కలెక్టర్లు, అభిలాష అభినవ్, డేవిడ్, అశ్విని తానాజీ వాకిడే, శ్రీవత్స కోట, దివాకర స్నేహలత, మధుసుదన్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ సురభి, ఆర్డీవోలు వాసుచంద్ర, రాము, మహేందర్‌జీ, మున్సిపల్ రెవిన్యూ పబ్లిక్ హెల్త్ అధికారులు, 16 మున్సిపాలిటీల కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.






# సంత్ సేవాలాల్ మహారాజ్ గొప్ప సంస్కరణ వాది

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి15 ప్రభాతవార్త :
సంత్‌సేవాలాల్ మహారాజ్ ఆధ్యాత్మిక గురువే కాదని గొప్ప సంస్కరణ వాది అని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ ఆడిటోరియం పరిసర ప్రాంగణంలో ఆచార్య జి.హనుమంతు అధ్యక్షతన నిర్వహించిన 284వ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి మహా బోగ్ భండరో కు ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను, అధ్యాపకులనుద్దేశించి మాట్లా డారు. నమ్మకమే పెద్దబలం అని, ప్రజలను మూఢత్వం నుంచి బయటపడేసిన వ్యకినత సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. గౌరవ అతిథిగా విచ్చేసి రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజు సేవలను గుర్తుంచుకుని మంచి జీవితం గడపాలని అన్నారు. కార్యక్రమంలో ఆచార్య జి.వీరన్న, ఆచార్య బి.సురేష్‌లాల్, ఆచార్య ఈసం నారాయణ, డాక్టర్ బి.దీపాజ్యోతి, డాక్టర్ ఎ.రాజు, తేజావత్ జావేర్, ఎలన.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలి

**భక్తుల అసౌకర్యం లేకుండా చూడాలి**

**- కలెక్టర్ సిక్తాపట్నాయక్**



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ
భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో డీఆర్వో వాసుచంద్ర అధ్యక్షతన కాజీపేట ఏసీపీ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో కిరణ్‌కుమార్, వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రధాన ఆలయాల్లో పూజలకు అనుకూలంగా చూడాలన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎండోమెంట్ కమీషనర్ సునీత, పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లునాయక్, ప్రదాన అర్చకులు గంగు ఉపేంద్రశర్మ, వెయిస్తంబాల గుడి ఈవో శేషగిరి మెట్టుగుట్ట ఈవో శేషు భారతి, డీఎంహెచ్‌వో కార్యాలయం నుండి డీఎస్‌వో వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ ఎంపీటీసీపై కేసునమోదు

రఘునాథపల్లి, ఫిబ్రవరి15 ప్రభాతవార్త :
తప్పుడుపత్రాలు సృష్టించి తన భూమిని అక్రమ పట్టా చేసుకున్నాడని ధరావత్ శ్రీను అనే వ్యక్తి అధికార పార్టీ ఎంపీటీసీ భిక్షపతినాయక్‌పై ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకున్న పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మేకలగట్టు గ్రామ శివారులో ధరావత్ శ్రీనుకు చెందిన సర్వేనంబర్ 40లో గల రెండు ఎకరాల 20గుంటల భూమిని గతదంలో బీఆర్ఎస్ అధికార పార్టీకి చెందిన ఎంపీటీసీ బానోతు భిక్షపతినాయక్ తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమ పట్టా చేసుకున్నాడు. ఈవిషయంలో మేకలగట్టు గ్రామంలో పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ జరుగగా తిరిగి అదే గ్రామానికిచెందిన ధరావత్ శ్రీను అనే వ్యక్తికి పట్టా చేస్తానని ఎంపీటీసీ భిక్షపతినాయక్ చెప్పడం జరిగింది. దీనిపై బాధితుడు శ్రీను తన భూమిని పట్టాచేయమని పలుమార్లు భిక్షపతినాయక్‌ను కోరగా భిక్షపతినాయక్ అధికార పార్టీ పేరు చెప్పుకుని అతనిపై బెదిరింపులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని ఇటీవల బాధితుడు శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకున్న పోలీసులు బుధవారం ఎంపీటీసీ భిక్షపతి నాయక్‌ను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ వీరేందర్ తెలిపారు. బీఆర్ఎస్ అధికార పార్టీ నాయకుల అండదండలు చూసుకుని పలు అక్రమాలకు పాల్పడుతున్న ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నేడు డాక్టర్ కందాల శోభరాణి సంస్మరణ సభ

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి15 ప్రభాతవార్త :
కేయూ పార్ట్‌టైం లెక్చరర్ డాక్టర్ కందాల శోభారాణి సంస్మరణ సభ నేడు(గురువారం ) విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాలలో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి ప్రతీ ఒక్కరు హాజరు కావాలని విశ్వవిద్యాలయ ఒప్పంద, పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం బాధ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

# కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 30మంది డిబార్

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి15 ప్రభాతవార్త :
కేయూ పరిధిలో జరుగుతున్న డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షలలో 30మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు ఆచార్య జె.మధుకర్ డాక్టర్ ఎ.నరేందర్ సంయుక్తంగా తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌పై నేడు మేధావుల సదస్సు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ
కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై నేడు సాయంత్రం ఐదు గంటలకు హనుమకొండ హంటర్ రోడ్డులోని వేద బ్యాంక్వేట్ హాల్‌లో మేధావుల సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధికారి ప్రతినిధి రాణి రుద్రమ్మ హాజరుకాన్నారని, ఈ యొక్క సమావేశానికి జిల్లాకి చెందిన మేధావులు, న్యాయవాదులు, డాక్టర్లు, వర్తక వ్యాపారస్తులు, టీచర్లు, బిజెపి హనుమకొండ జిల్లా నాయకులు అందరు హాజరై విజయవంతం చేయవలసిందిగా బిజెపి అధ్యక్షురాలు రావు పద్మ ఒక ప్రకటణలో కోరారు.

# ఘనంగా పొన్నాల లక్ష్మయ్య జన్మదిన వేడుకలు

బచ్చన్నపేట, ఫిబ్రవరి15ప్రభాతవార్త :
మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మాజీ టీపీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య జన్మదిన వేడుకల సందర్భంగా కొడ్వటూరు సిద్దేశ్వర ఆలయంలో ప్రత్యేకపూజలు, అర్చనలు చేశారు. అనంతరం కొడ్వటూరు గ్రామశాఖ అధ్యక్షుడు మల్లం శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు నిమ్మకరుణాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దండగుల లక్ష్మయ్య అధ్యక్షతన మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వంచ వెంకటరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయులు నిడిగొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ రమేష్, జంగిటి నరేష్, ఎరుకల శ్రీనివాస్,బోదాసు స్వామి, అవదూత శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్, అబ్బసాని కుమారన, బొమ్మెర్ల వేణువందన, చిక్కుడు కృష్ణ, నల్ల మహేందర్, నాయకులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలగతో సేవాలాల్ జయంతి వేడుకలు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త
సేవాలాల్ మహారాజు జయంతి వేడుకలు గిరిజనులు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. సేవాలాల్ 284వ జయంతిని పురస్కరించుకొని గోర్ సిక్వాడి కోఆర్డినేటర్ బోడ కిషన్ నాయక్, గోర్ సేవా జిల్లా కోఆర్డినేటర్ దారావత్ కిషన్‌నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి బోగ్ బందారో నిర్వహించారు. సూర్యపేటతండా, అమృతండాల్లో ఈ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఈ వేడుకలను మరింత వైభవంగా జరుపుకోవాలన్నారు. గిరిజనులంతా ఐక్యతను చాటుకొని సేవాలాల్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. తరతరాలుగా వస్తున్నటువంటి గిరిజన ఆచార సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తండావాసులు వాగ్యనాయక్, ధన్‌సింగ్, బాలాజీనాయక్, ప్రవీణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికసాయం అందించిన చెంచు రమేష్

రఘునాథపల్లి, ఫిబ్రవరి15 ప్రభాతవార్త :



మండలంలోని వెల్ది గ్రామం లో బెజ్జం ఎల్లయ్య ఇటీవల మృతిచెందగా బుధవారం జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ చెంచు రమేష్ రూ.2వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈసందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన ఎల్లయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలోఎడ్ల సర్వేష్, రాసమల్ల రమేష్, సంకెరాజు, రామాంజనేయులు, సంకె నాగేష్ పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసిన పోడు మహిళ రైతులు

నర్సంపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త
ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి పోడు మహిళ రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. గిరిజన రైతులు నల్లబెల్లి మండలం మూడు చెక్కలపల్లి గ్రామానికి చెందిన రైతులు పోడు భూమి సాగు చేసుకుంటూ జీవనం కొనసాగి స్తున్నారు.గత ప్రభుత్వం వారికి అటవీ హక్కు పత్రాలు ఇచ్చింది.వాటి ద్వారా బ్యా ంకుల నుండి క్రాఫ్ లోన్స్ రావటం లేదని సంవత్సరం కాలం నుండి ఇబ్బందులు పడు తుంటే సమస్యను గుర్తించిన నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అసెంబ్లీ లో ఆ అంశంపై చర్చించి హక్కు పత్రాలపై తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న హక్కు పత్రాలతో సమూచితంగా చూడాలని వారికి



కూడా రైతుబంధు పడే విధంగా ప్రభుత్వం సహాయపడాలని వారి భూమి కూడా అక్షా ంశాలు రేఖాంశాలు ఏర్పాటు చేసి జిపి ఎస్ అనుసంధానం చేసి ప్రభుత్వం ఇస్తున్న అన్ని సౌకర్యాలు వారికి కూడా అందే విధంగా చూడాలని ముందస్తుగా అసెంబ్లీలో చర్చించి నందుకుగాను మూడు చెక్కలపల్లి గ్రామానికి చెందిన మహిళ రైతులు బుధవారం నర్సం పేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్చం మిచ్చి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో మూడుచెక్కలపల్లి సర్పంచ్ బానోతు పూలసింగ్, కార్మిక సంఘం జిల్లా నాయకులు పాలడుగుల రమేష్, మహిళ రైతులు బానోతు జంకమ్మ, బానోతు రంగ మ్మ, గుగులోతు కొమ్మాలి, భూక్య కాంత మ్మ, బానోతు బుల్లి అజ్మీర సోమ్లి, జాటోతు బుజ్జి, మూడు కవిత, బానోతు వెంకన్న, మూడు కొమిలి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య యుతంగా త్రిపుర ఎన్నికలు నిర్వహించాలి

నర్సంపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త
ప్రజాస్వామ్య యుతంగా త్రిపులో ఎన్నికలు నిర్వహించాలని త్రిపురలో బిజెపి హింసాత్మక దాడులను అరికట్టాలని,సిపిఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డు కూడలి వద్ద నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ త్రిపుర రాష్ట్రంలో రేపు జరగబోయే వామపక్ష కార్యకర్త లపై దాడులు నిర్వహిస్తుందని, ఎన్నికల ప్రచా రంలో పాల్గొన్న వామపక్ష కార్యకర్తలపై దాడులు నిర్వహిస్తుందని, ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వామపక్ష కార్యకర్తలపై దాడులు చేస్తూ వామపక్ష పార్టీ కార్యాలయాలను పగలగొట్టి తగలబెడుతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. రక్షణగా ఉండా ల్సినటువంటి పోలీస్ యంత్రాంగం బిజెపి అరాచకాలను వంతపడుతుందన్నారు. హోమ్ మంత్రి, కేబినేట్ మంత్రులు మొత్తం త్రిపుర రాష్ట్రంలో ధ్గర ఉండి దాడులకు ఉసిగొలుపుతు న్నారని విమర్శించారు. ఎన్నుకునేటువంటి ప్రజలు తమ ఇష్టాలకు అనుగుణంగా ఓట్లు వేసుకునే అటువంటి హక్కు ఉంది అలాంటి హక్కులను కాలరాస్తూ బిజెపి చేసేటువంటి దాడు లు ఇతర పార్టీలను ప్రచారాలు చేసుకునే అటు వంటి పరిస్థితి కూడా కల్పించడం లేదని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక చొరవ తీసుకొని త్రిపురలో ప్రజాస్వామ్య యుతంగా స్వేచ్ఛాయులంగా ఎన్నికలు జరపా లని, బిజెపి దాడులను అరికట్టే విధంగా చర్యలు



తీసుకోవాలని లేకపోతే దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్, మండల నాయకులు బుర్రి అంజనేయులు, పెండ్యాల సారయ్య, పట్టణ గడ్డమీది బాలకృష్ణ, గుజ్జుల వెంకన్న, నాయకులు బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, తెలకలపల్లి లక్ష్మీనారాయణ, జనన్నాతం, కార్తిక్, జెట్టి విజయ్, లక్ష్మి, రామగిరి నర్సింహరాములు తదితరులు పాల్గొన్నారు.


## భూ ఆక్రమణదారుల నుండి ప్రభుత్వ భూములు కాపాడాలి



నర్సంపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త
ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని పంజాల రమేష్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అన్నారు. బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ సీపిఐ ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ నుండి ర్యాలీ నిర్వహించి ఆర్డీవోకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సీపిఐ నెక్కొండ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు అధ్యక్షతన వహించగా పంజాల రమేష్ మాట్లాడుతూ 111/1.75 మాదన్నపేట రోడ్డులోని సీపీఐ కాలనీ గుడిసె వాసులకు అమీనాబాద్ శివారు సర్వే నెంబర్ 2527 2532 బై 56 2532 బై 57 గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేద ప్రజలకు పట్టాలు ఇవ్వాలని 2527 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిని 2010లో ల్యాండ్ అసైన్మెంట్ కమిటీ పేద ప్రజలకు పంచాలని అప్పటి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ప్రతిపక్ష నాయకులు దొంతి మాధిరెడ్డి ఇతర కమిటీ సభ్యుల సమక్షంలో తీర్మాణం ఏశారు. అయినా ఇప్పటి వరకు రెవెన్యూ అధికారులు పేద ప్రజలకు పంచకుండా భూ ఆక్రమ దారులకు సహకరిస్తూ నిర్లక్ష్యం చేస్తూ ఉన్నారు. అలాగే నర్సంపేట మండలం రాజుపేట శివారు పీతిరి కుంటలోని చెరువు శికం భూమి తొమ్మి ఎకరాల నాలుగు గుంట ప్రభుత్వ భూమి ఉండగా అట్టి భూమిలో కొంత మంది భూ ఆక్రమదారులు ఆక్రమించుకొని ప్రహరీ గోడ నిర్మిస్తూ ఉంటే నర్సంపేట ఆర్డీవో, రెవిన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ భూములు ఎలాంటి కట్టడాలు ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వ భూమిని బోర్డులు కూడా ఏర్పాటు చేసినా అధికారులను లెక్కచేయకుండా అక్కడ ప్రహరీ గోడ నిర్మాణం నిమ్మతోట పెట్టడం జరుగుతూ ఉన్నది ఈ విషయాన్ని సీపీఐ పార్టీ జిల్లా కలెక్టర్ దృష్టికి మండల తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గడ్డం యాకయ్య, సిపిఐ జిల్లా నాయకులు మియాపురం గోవర్ధన్ పాలక కవిత, అయితే యాకొబు, గడ్డం నాగరాజు, నాయకులు దేవపాల ఉప్పలయ్య, సాంబయ్య, మమత, శైలజ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

నెక్కొండ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త
రెవిన్యూ వయవస్థలో కీలక పాత్ర పోషిస్తూ అహర్నిషలు అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి నిరంతరం శ్రమిస్తున్న వీఆర్ఏలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డైరెక్ట్ రిక్రూట్మెంట్ వీఆర్ఏ రాష్ట్ర జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరి, వరంగల్ జిల్లా వీఆర్ఏ జేఏసీ కో కన్వీనర్ కర్రకంటి రాజేష్ అన్నారు. తెలంగాణ ప్రజల తరుపున 23000 మంది వీఆర్ఏల తరుపున తెలంగాణ ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు, ప్రభుత్వానికి ప్రజలకు వారధి అయిన వీఆర్ఏల సమస్యలు పే స్కేల్ పదోన్నతులు వారసులకు ఉద్యోగం, ఈ నెల 17 ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా పరిష్కరించి వీఆర్ఏల జీవితాల్లో వెలుగు నింపాలని కోరారు.



## ఫిబ్రవరి నెలాఖరు లోపు పనులు పూర్తి చేయాలి

నల్లబెల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త
మన ఊరు మన బడి పనులను ఫిబ్రవరి నెల ఆఖరిలోపు పూర్తి చేసి వాడుకలోనికి తీసుకురావాలని మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ పేర్కొన్నారు. మండలంలోని లెంకాలపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా విద్యార్థులకు అవసరమయ్యే మౌళిక వసతులు కల్పించాలని ఆయన సూచించారు. పనుల్లో జాప్యం జరగకుండా త్వరితగతిన ఫిబ్రవరి నెలాఖరు లోపు పనులు పూర్తి చేసి వాడుకలోకి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, రైతు కోఆర్డినేటర్ సాంబయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం



ఖానాపురం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త
బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగడం ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. హాత్ సేహాత్ జూడో యాత్రలో భాగంగా బుదవారం మండల కేంద్రంలో హనుమాన్ విగ్రహం వద్ద పూజలు నిర్వహించి జెండాను ఊపి యాత్రను ప్రారంభించారు. అనంతరం మండలంలోని మంగళవారిపేట గ్రామంలో పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధే కనిపిస్తుందని ఈ 9 సంవత్సరాల్లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇండ్లే కనిపిస్తున్నాయి తప్పా డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కనిపించిన దాఖలాలు లేవని అన్నారు. గతంలో లంబాడీలను ఎస్టీల్లో చేర్చి ఐదు శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించామని ఇప్పటి ప్రభుత్వం 12 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పోడు రైతులకు పట్టాలు ఇస్తే కేసీఆర్ ప్రభుత్వం హరితహారం పేరుతో వాటిని ఆక్రమించుకొని రైతుల నోట్లో మట్టి కొడుతున్నారన్నారు. కాళేశ్వరం, మిషన్‌భగీరథతో ఏ ఒక్కరికి న్యాయం జరగ లేదని ఒక కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని అన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్ అందించి వ్యవసాయాన్ని ఉపాధి హామి పథకంతో అనుసంధానం చేసి రైతులకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాఖమూరి చిరంజీవి హరిబాబు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామి పథకం వేగవంతం చేయాలి

దుగ్గొండి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం పనులు వేగవంతం చేయాలని ఎంపిడివో కృష్ణప్రసాద్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుదవారం ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామి పథకం పనుల్లో కూలీల సంఖ్యను పెంచే విధంగా సిబ్బంది కృషి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు వలసలను నివారించి ఉపాధిహామి పథకంలో కూలీలుగా పనులు చేయాలన్నారు. జాబ్ కార్డు లేని వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్రామాల్లో పనులను ఎంపిక చేసుకోవాలన్నారు. జాబ్ కార్డు ఉన్న వారు ఉపాధిహామి పథకంలో కూలీలుగా పనులు చేయాలన్నారు. ప్రతి రోజు 50 మంది కూలీలు వచ్చే విధంగా చేయాలన్నారు. ఉపాధిహామి పథకంపై అవగాహన కల్పించే విధంగా చేయాలన్నారు. మస్టర్లో బినామి పేర్లు నమోదు చేయవద్దన్నారు. పని ప్రదేశాల్లో మౌళిక వసతులు కల్పించే విధంగా చేయాలన్నారు. కొలతలు సక్రమంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్లు సమ్మయ్య, రాజు, భద్రునాయక్, ఫీల్డ్ అసిస్టెంట్లు బాలునాయక్, ప్రశాంత్, కోటి, నర్సయ్య, సుమలత, జయ, మంజుల, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గూడెంలో ప్రగతి వెలుగులు..!

**-గొత్తెకోయలకు సామాజిక పరివర్తనపై అవగాహన -బొల్లె పెల్లి యువకులకు క్రీడా సామాగ్రి పంపిణీ -కొత్త వ్యక్తుల పట్ల అప్రమత్తంగా మెదలలాని సూచనలు -సంఘ విద్రోహులకు ఆశ్రయం ఇవోద్దు -మావోల మాయ మాటలకు నమ్మి మోసపోవద్దు -పసర సిఐ శంకర్, తాడ్వాయి ఎస్ఐ వెంకటేశ్వర్‌రావు**

**తాడ్వాయి, ప్రభాతవార్త :** ఏజెన్సీ ప్రాంతంలో నివాసిస్తున్న గిరిజన గూడెంలలో ప్రగతి వెలుగులు తెచ్చేందుకు పోలీస్ అధికారులు విశేషంగా సేవలు అందిస్తున్నారు. ఆ గూడెంలలో నెలకొన్న సమస్యలను తెలుసుకుని వారికి కావలసిని వస్తు సామాగ్రిని పంపిణీ చేస్తున్నారు. అంతేకాకుండా గొత్తికోయాలకు సామాజిక పర్యవర్తనంపై అవగాహన కల్పిస్తున్నారు. మంగళవారం రోజున మండలంలోని నర్లపురంకు సమీపంలో గల తక్కెలపాడు గొత్తికోయ గూడెంను సందర్శించారు. గొత్తెకోయాలకు పలు విషయాలు తెలిపారు. కొత్త వ్యక్తులు కనిపిస్తే అప్రమత్తంగా మెలగాలని సూచించారు. అంతేకాకుండా ఎవరైనా ఇటీవల కాలంలో గూడెంలను సందర్శింస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పసర సిఐ శంకర్, తాడ్వాయి ఎస్ఐ వెంకటేశ్వర్‌రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంఘ విద్రోహ వ్యక్తులకు ఆస్రయం ఇవ్వోద్దు అన్నారు. ఛత్తీస్‌గఢ్ ఏరియా నుంచి మావోయిస్టులు ఏజెన్సీ ప్రాంతానికి వస్తుంటారని వాళ్ళని గూడెంలోకు రానివద్దు అన్నారు. మావోయిస్టుల మయ



మాటలకు నమ్మి మోసపోవద్దు అన్నారు. అదే విధంగా బొల్లెపెల్లి గ్రామంలోని యువకులకు తాడ్వాయి పోలీస్ స్టేషన్‌లో క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ఏల్లుండి నుంచి క్రీడాలు ప్రారంభం అవుతున్నందున పోటీలో పాల్గొనే టీంలకు క్రీడా సామాగ్రి లేదని తెలిపారు. స్పందించిన పోలీస్ అధికారులు వారికి క్రీడా సామాగ్రిని పంపిణీ చేసారు.

# స్ట్రీట్ కార్నర్ సమావేశాలకు అపూర్వ స్పందన




**ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** ప్రజా ఘోష – బీజేపీ భరోసా శక్తి కేంద్రాల కార్నర్ సమావేశాలకు అపూర్వ స్పందన లభిస్తుందని జిల్లా కాషాయ దళపతి, హిందూ టైగర్ బీజేపీ జిల్లా అధ్యక్షులు చింతల భాస్కర్‌రెడ్డి, ములుగు అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ, భూక్యా జవహర్‌లు అన్నారు. బుధవారం ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గండేపల్లి సత్యం ఆధ్వర్యంలో శాపల్లి శక్తి కేంద్రం ఇంచార్జి గద్దల హరిబాబు అధ్యక్షతనన సమావేశం జరిగింది. ఈ సమావేశానిక వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రధాని నరేంద్ర మోడీ గ్రామ గ్రామాలలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరును అలాగే బీఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టి దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి, పోడు భూములకు పట్టాలు ఇస్తామని ఇచ్చిన హామీలు అమలు చేయకుండానే ప్రజలలోకి బీఆర్ఎస్ పార్టీ అనే పేరుతో మళ్లీ మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజలు ఇది గమనించి బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. రానున్న ఎన్నికలలో తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గనరపు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు అల్లే జనార్దన్, జిల్లా అధికార ప్రతినిధి దొంతిరెడ్డి వాసు దేవారెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు కావిరి అర్జున్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దల రఘు, జిల్లా నాయకులు సయ్యద్ నాగుల్ మీరా, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు కొప్పుల నవీన్, ఓబీసీ మండల అధ్యక్షులు కర్నె సంపత్, దళిత మోర్చా మండల అధ్యక్షులు కాట శంకర్, బూత్ అధ్యక్షులు చిక్క రాజ గౌడ్, మాదరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్‌యుఐ ప్రెసిడెంట్ మృతి తీరని లోటు : ఎమ్మెల్యే సీతక్క

**ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** ఏటూర్‌నాగారం మండల కేంగ్రెస్ పార్టీ ఎన్ఎస్‌యుఐ ప్రెసిడెంట్ కుమ్మరి శివకుమార్ అనారోగ్యం కారణంగా బుధవారం మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఏఐసీసీ జాతీయ కాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క నాయకులతో కలిసి మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ శివ కుమార్ మరణం ఎన్ఎస్‌యుఐ యువ నాయకత్వానికి తీరనిలోటని అన్నారు. నిత్యం విద్యార్థుల సమస్యలపై పోరాడుతూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు అందరి సహకారంతో పరిష్కరించేవారని అన్నారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి రూ. 50 వేలు శివ కుమార్ తల్లి దండ్రులు కుమ్మరి కొమరమ్మ, సమ్మయ్యలకు అందజేసి ధైర్యంగా ఉండాలని, పార్టీ మీకు ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకన్న, మండల అధ్యక్షులు చిటమట రఘు, పీఏసీఎస్ వైస్ చైర్మన్



చెన్నూరి బాలరాజు, బ్లాక్ ప్రధాన కారదర్శి వావిలాల నర్సింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య, ఎంపిటీసీ గుడ్ల శ్రీలత, దేవేందర్, ప్రజా ప్రతినిధి ముక్కెర లాలయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, మండల ఉపాధ్యక్షులు ఎండి రియాజ్,, టౌన్ అధ్యక్షులు ఎండి సులేమాన్, వర్కింగ్ టౌన్ అధ్యక్షులు సరికొప్పుల శ్రీనివాస్, జిల్లా ఎస్సీ కార్యదర్శి కొండగొర్ల పోశయ్య, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు వసంత శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు బండారు లక్కీ, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జి సదారి హరీశ్, సీనియర్ నాయకులు సాధనపెల్లి లక్ష్మయ్య, మామిడి రాంబాబు, ముమ్మనేని రమేష్, సునార్కరి శ్రీనివాస్, నెగారి కంటి ముత్తేష్, దొంగిరి మధుబాబు, హన్మంతు, ఈసం వీరయ్య, ఎన్ఎస్ఐ విద్యార్ది నాయకులు, ఉన్నారు.

# ములుగు వార్త

## దశదిర కర్మలకు క్వింటా బియ్యాన్ని అందించిన మాజీ ఉపసర్పంచ్



**మంగపేట రూరల్ ప్రభాతవార్త:** మంగపేట మండలంలోని రమణక్కపేట గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన కాకి నాగ శ్రీను కుటుంబాన్ని రమణక్కపేట గ్రామ మాజీ ఉపసర్పంచి మంచర్ల వెంకటేశ్వర్లు వారి కుటుంబాన్ని పరామర్శించి నాగ శీను దశదిన కర్మల నిమత్తం తన వంతు సహాయంగా 1 క్వింటా బియ్యాన్ని అందించారు. ఇలాంటి మంచి మనిషి చిన్న వయసులోనే అందరిని వదిలి మరణించడం చాలా బాధాకరమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చదలవాడ రాధాకృష్ణ, పయ్యావుల నర్సింహారావు, కోడెం బాలకృష్ణ, పయ్యావుల విష్ణుమూర్తి, చదలవాడ వెంకటేశ్వరరావు, చదలవాడ సత్యనారాయణ, బొనుగు సుబ్బారావు, చదలవాడ సాంబశివరావు, చదలవాడ శ్రీను, చిట్యాల ప్రశాంత్, తోడేటి నవీన్‌కుమార్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రజాసేన నాయకులు



**ములుగు టౌన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త** నూతనంగా ములుగు జిల్లా ఎస్పీగా బాధ్యతలు తీసుకున్న గౌస్ ఆలంను ప్రజాసేన ఆధ్వర్యంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసేన వ్యవస్థాపకులు బొమ్మకంటి రమేష్ వర్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ బాబాఖాన్, జిల్లా ఇంచార్జీ దేవిరెడ్డి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు పెట్టెం మల్లిఖర్జున్, కళాకారుడు రాగుల శంకర్, లింగమూర్తి, తొగరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు దాతల దాతృత్వం



**ములుగు టౌన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త** మండలంలోని మాన్‌సింగ్ తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 8 టేబుల్స్, రెండు రౌండ్ టేబుల్స్‌ను కొడిశలకుంట గ్రామానికి చెందిన ఒరుగంటి భూపతిరెడ్డి, భోంపెల్లి సంపత్‌రావులు బహుకరించి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ హెచ్ఎం పింగిలి స్వప్న మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయుటకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. అనంతరం దాతలను శాలువా, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ లాలు నాయక్, ఎస్ఎంసీ చైర్మన్ సేత్రం, ఉపాధ్యాయులు కె.స్వప్న, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిమాన్విత దివ్యక్షేత్రం... కొడవటూరు సిద్దేశ్వరాలయం







**బచ్చన్నపేట, ఫిబ్రవరి15ప్రభాతవార్త :**
అత్యంత మహిమాన్వితమైన మండలంలోని కొడవటూరు సిద్ధేశ్వర స్వామి ఆలయంలో నేటి నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ప్రతీ ఏటా నిర్వహించే బ్రహ్మోత్సవాలకు జిల్లా నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్నాటక పొరుగు జిల్లాలైన నల్లగొండ, కరీంనగర్, రంగారెడ్డి, హైద్రాబాద్ తదితర ప్రాంతాల నుండి భక్తులు వేలాదిగా తరలివస్తారు. ఈ సారి జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తుల సంఖ్య పెరిగే అవకాశాలున్నాయి. హాజరయ్యే భక్తులకు అన్ని వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. భక్తుల కొ ంగుబంగారంగా కొలిచే శ్రీ స్వయంభూః సిద్దేశ ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగవైభంగా జరుగనున్నాయి. అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఉత్సవాలను వీక్షించేందుకు భక్తులు పోటీపడుతారు. ఈనెల 16న ప్రారంభమయ్యే ఉత్సవాలు 19వ తేదీన ముగుస్తాయి. ప్రతీ నిత్యం ఆలయంలో పూజాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, 19న అగ్నిగుండం కార్యక్రమం ఉంటుందని సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి, ఇఓ చిందం వంశీలు తెలిపారు.

**- ఆలయ చరిత్ర..:**
పక్షుల కిలకిలరావాలు, పచ్చనిపైర్లు ఎటుచూసిన ఆహ్లాదకరమైన వాతావరణం నడుమ ఒక వైపు దివ్యక్షేత్రంగా, మరోవైపు పర్యాటక ప్రాంతంగా జనుల్ని విశేషంగా ఆకర్షిస్తుంది. సిద్దులగుట్ట. బచ్చన్నపేట మండలం కొడవటూరు భక్తుల కొంగుబంగారంగా కీర్తించబడుతున్న సిద్దేశ్వర ఆలయం ఉంది. ఇక్కడే లింగాకారములో సిద్దులగుట్ట, నంది ఆకారంలో కొయిసగుట్టలున్నాయి. సిద్దులు (అన్నపానీయాలు స్వీకరించక గాలిని మాత్రమే ఆహారంగా తీసుకునేవారు) మహిమచే మునులు (ప్రకృతి సిద్ధంగా లభించి కాయలు, కందములను ఆహారంగా తీసుకుంటూ జీవించేవారు) భక్తులు పూజించి తరించుటకు అవతరించిన సిద్ధయోలింగమే ఈ సిద్దేశ్వరస్వామియని అంటారు. నిష్టతో పూజలు నిర్వహించిన యెడల కోరికలు తీరుతాయనే విశ్వాసాన్ని భక్తులు వెలువరిస్తారు. గుట్టచుట్టు రెండు కిలోమీటర్ల దూరం వరకు పూర్వం శివాలయాలు ఉన్నట్లుగా ఆధారాలు కనబడుతాయి. గుట్టపైన కప్పుగుండం, సిద్దులు గుండ, పెద్దగుండంతో పాటు బాలసిద్దులు గుండం నుండి గర్బాలయం వరకు సిద్దెంకి, కొన్నె, కొలనుపాక సోమేశ్వరాలయం వరకు సొరంగమార్గాలున్నాయి. ఆలయానికి ఉత్తరం వైపు ముక్కంటీశ్వర ఆలయం ఉంది. దీనిలో కాకతీయులు కళానైపుణ్యం ఉట్టిపడుతుంటుంది. గుడికి కిలోమీటర్ దూరంలో ల్యాదోట ఉంది. ఎటు చూసిన 13 గజముల దూరం 256 ఒకే ఆకారంతో రాళ్లు వరుసగా కనబడుతాయి. దీనికి ఒక చరిత్ర ఉంది. మామిడి తోటలోని పండ్లు రోజు మాయమవ్వడంతో కాపలాదారుడు కావలి ఉండగా అర్ధరాత్రి రుషులు, మునులు వచ్చి పండ్లను కోస్తుండగా ఎదురించాడని, దీంతో వారు ఆగ్రహించి శపించడంతో తోటతో పాటు కాపరి శిలలుగా మారిపోయారని చెబుతారు.

**-గుహలు - సొరంగమార్గాలు :**
బాలసిద్దులు గుడి నుండి గర్బాలయం వరకు ఉన్న సొరంగ మార్గం ద్వారానే రుషులు వెళ్లి పూజలు జరిపించేవారని ఇది గమనించిన దొంగలు సొరంగం నుండి వచ్చి విలువైన వస్తువులు, హుండీ దొంగిలించడంతో దానిని మూసివేశారు. అలాగే కొన్నె,సిద్దెంకి, కొలనుపాక సోమేశ్వరాలయం వరకు సొర ంగమార్గాలున్నది నిజమా కాదా అని తేల్చుకోవడానికి గ్రామానికి చెందిన పలువురు సాహసంతో రెండు ఫర్లాంగుల వరకు వెళ్లగా అక్కడ రాతి తలుపులతో మూసి ఉండటంతో వాటిని తాకే సాహసం చేయక వెనుదిరిగి వచ్చినట్లు ప్రత్యక్షసాక్షులు చెబుతారు. అలాగే పెద్దగుండం సమీపంలో పూదోట ఉంది. అంతేగాక ఔషద వనమూళికలు పెద్ద ఎత్తున ఉన్నట్లు పెద్దల ద్వారా వెల్లడవుతుంది. గుట్ట క్రింద బావిలోని నీరు సేవిస్తే అనారోగ్యం బారిన పడరని, పసరికలు తగ్గుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు. నైజాం నవాబు సైతం ప్రత్యేకించి ఈ బావి నీరు తెప్పించుకుని సేవించేవాడని పెద్దలు చెబుతున్నారు.

## నేటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## శివ కళ్యాణంకు అతిరధమహారథులకు ఆహ్వానం

**దినదినం పెరుగుతున్న సిద్ధయోగ లింగం..:**
మహిమాన్వితమైన సిద్ధయోగ లింగం దినదినం పెరుగుతుందని భక్తులు, ఆలయ పూజారులు చెబుతున్నారు. వంద సంవత్సరాల క్రితం లింగం చుట్టు కొలత 21 ఇంచులని ప్రస్తుతం 30ఇంచులుగా చెబుతున్నారు. ఇందుకు లింగంపై అమర్చిన నాగప్రతిమను ఉదాహరణగా చూపుతున్నారు. అంతేగాక ఈ గుట్టపై అంజనేయస్వామి గుడి, బైరవ ఆలయాలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో మెరిమిడి పేరిట స్వామి వారికి ఆరు రోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయి. పంచామృత సహస్ర రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, అగ్నిగుండాలు నిర్వహించుట ఆలయ ప్రత్యేకతలు. ప్రస్తుతం ఈ ఆలయ మహిమలు పల్లెలతో పాటు పట్టణాలు, ఇతర రాష్ట్రాలకు పాకడంతో భక్తులు పెద్ద సంఖ్యలోవిచ్చేస్తున్నారు. ఆలయం వద్ద మరింత అభివృద్ధికి దాతలు ముందుకు రావడం ముదావహం.

**శివ కళ్యాణంకు అతిరధమహారథులకు ఆహ్వానం : సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి**
భక్తుల కొ ంగుబంగారంగా కొలిచే శ్రీ స్వయంభూ:సిద్దేశ ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగవైభంగా జరుగనున్నాయి అందులో శివ కళ్యాణంకు అతిరధమహారథులకు ఆహ్వానిస్తున్నాం అని తెలిపారు. ఈసందర్భంగా ప్రజాప్రతినిధులు ఆహ్వానిస్తున్నట్లు వివరించారు.

**పెరుగుతున్న భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు : చిందం వంశీ**
స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల సంఖ్య ప్రతీ ఏటా పెరుగుతుండడంతో వారి కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ ఇఓ చిందం వంశీ అన్నారు. ఆయన మాట్లాడుతూ నాలుగు పాటు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతుంటారని తెలిపారు. కోనేటిలో భక్తులు స్నానమాచరించేందుకు వీలుగా పరిశుభ్రమైన నీటిని నిలువ ఉంచే ఏర్పాట్లు చేశామని తెలిపారు. బ్రహ్మోత్సవాలు జరిగే ఆవరణలో విద్యుత్ దీపాలు, తడకలపందిళ్లు, పేయింటింగ్స్ పూర్తి చేయడం జరిగిందన్నారు. తాగునీటి, మూత్రశాలల కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. సర్ప ంచ్ గంగం సతీష్‌రెడ్డి, అర్చకులు ఓం నమః శివాయ, ఎం.సంఘమేశ్వర్, మహాశివుడు, సదాశివుడు, సిబ్బంది రాజేందర్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# పాఖాలకు చేరిన గోదావరి జలాలు

## సందర్శించిన ఎమ్మెల్యే పెద్ది



**ఖానాపురం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**
365 కోట్లతో చేపట్టిన పాఖాలకు గోదావరి జలాల ప్రాజెక్టుతో ఈ రోజు పాఖాల సరస్సు వేసవిలో నిండుకుండలా అయిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. బుధవారం పాఖాలకు వస్తున్న గోదావరి జలాలను ఈర్యతండావద్దకు వెళ్లి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైతులకు రెండు పంటలకు సరిపోను నీరు అందాలని ఉద్దేశంతోనే సొంత ఖర్చులతో కాల్వల పూడిక తీత నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. గోదావరి జలాలలో రబీలో కూడా ఆయాకట్టు చివరి రైతు వరకు పుష్కలంగా నీరు అందుతుందని అన్నారు. అధికారికంగా ఈ ప్రాజెక్టును ప్రారంభించాల్సి ఉన్నప్పటికి రైతుల కోరిక మేరకు నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. చరిత్రలో ఎన్నడు లేనివిధంగా రబీలో పాఖాల సరస్సు క్రింద పూర్తి విస్తీర్ణంలో సాగు నీరు అందించడం ఇదే మొదటి సారి అని అన్నారు. సాగు విస్తీర్ణం పెరగడంతో బయటి రాష్ట్రాల నుండి కూడా తెలంగాణకు వలుసలు కూలీలు వస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు పాఖాలకు గోదావరి జలాలు తీసుకొస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, జడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్, వైస్ ఎంపిపి ఉమా ఉపేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్యతో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు, రైతు సమన్వయ సమితి బాధ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆంగ్ల విభాగంలో వీరేందర్‌కుమార్‌కు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి15 ప్రభాతవార్త :**



కేయూ ఆంగ్ల విభాగ పరిశోధకుడు పి.వీరేందర్‌కుమార్‌కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ పి.వీరేందర్‌కుమార్ "లైఫ్ టూ లాంగ్వేజ్ అండ్ లాంగ్వేజ్ టు లైఫ్ రామా చంద్రమౌళిస్ వర్క్స్ ఇన్ ఇంగ్లీష్ ట్రాన్స్లేషన్" అనే అంశంపై విభాగా సహా ఆచార్యులు డాక్టర్ బి.దీపాజ్యోతి పర్యవేక్షణలో పూర్తిచేశారు. కాజిపల్లి గ్రామం భీమారం మండలం మంచిర్యాల్ జిల్లాకు చెందిన వీరేందర్‌కుమార్ ప్రస్తుతం కరీంనగర్‌లోని శ్రీచైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకల్‌సైన్స్‌లోని ఆంగ్ల విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్నారు. డాక్టర్ వీరేందర్‌కుమార్‌ను పలువురు బోధనా,బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు అభినందించారు.

# కంటి వెలుగు సాకు చూపించి చెట్ల క్రింద విద్యార్థుల చదువులు

## పట్టించుకోని అధికారులు

**నల్లబెల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని ఈ కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేయడంతో పాఠశాలలో విద్యనభ్యాసిస్తున్న విద్యార్థులు చెట్ల క్రిందతో పాటు ప్రైవేటు వ్యక్తుల ఇండ్ల ముందు విద్యనభ్యాసిస్తున్న సంఘటన మండలంలోని కొండాయిల్‌పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనను తెలుసుకున్న దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, ఎంసిపిఐయు మండల సహాయ కార్యదర్శి






నాగరాజులు పాఠశాలను సందర్శించి ఆవేదన వ్యక్తం చేశారు. కొండాయిల్‌పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి వాటికి సంబందించిన పరికరాలను పాఠశాలలో ఉంచడంతో విద్యార్థులు కూర్చోవడానికి వీలు లేకుండా పోయిందని దీంతో విద్యార్థులు ఆరుబయట చెట్ల క్రింద చదువుకోవడంతో పాటు ప్రైవేటు వ్యక్తులు ఇండ్ల ముందు చదువుకోవడం జరిగిందని వారు తెలిపారు. ప్రభుత్వం విద్య పటిష్టత కొరకు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా మన ఊరు మన బడి కార్యక్రమం పేరుతో పటిష్టాత్మకంగా చేపడుతున్న ఈ పనులు ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం కొరకు నాణ్యమైన విద్యనందించాలని దృడ సంకల్పంతో చేపడితే కొంత మంది సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో ఇలా విద్యార్థులు చెట్ల క్రింద బయట వ్యక్తుల ఇండ్ల ముందు చదువుకోవాల్సిన దుస్థితి ఏర్పడటం శోచనీయమన్నారు. మరోపక్క విద్యార్థులకు మంచనీటి సౌకర్యం, మల విసర్జనకు సంబందించిన సదుపాయం చేయడం ఎలా కుదురుతుందో అధికారులు చెప్పాలని వారు పేర్కొన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి తక్షణమే స్పందించి సంబందిత అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు కంటివెలుగు శిబిరాన్ని కొండాయిల్‌పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేయాలని వారు కోరారు. లేని పక్షంలో విద్యార్థుల సౌకర్యం కొరకు ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయా సంఘాల నాయకులు హెచ్చరించారు.

# కుటుంబ పాలనతో రాష్ట్రం అప్పుల పాలయ్యింది

## కెసిఆర్ నియంత పోకడతో జుట్టుకో లక్ష అప్పు

## అక్రమార్జనతో లక్షల కోట్లు దోచుకుని దాచుకున్నారు

## బంగారు తెలంగాణ ఎవరికొచ్చిందో ప్రజలు గమనించాలి

## కాంగ్రెస్ మాజీ మంత్రి వర్యులు కోండా సురేఖ మురళీధర్ రావు

**వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 15:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత రాష్ట్ర ప్రజల భవిష్యత్తు మారుతుందని నిరుద్యోగ సమస్య తీరుతుందని సబ్బండ వర్గాల ప్రజలు ప్రాణాలకు తెగించి రాష్ట్రం సంపాదించుకుటే రాష్ట్రం వచ్చాక కెసిఆర్ కుటుంబ పాలనతో రాష్ట్రం అప్పుల పాలయ్యిందని కాంగ్రెస్ మాజీ మంత్రి వర్యులు కోండా సరేఖ మురళీధర్ రావు అన్నారు. వరంగల్ తూర్పులోని 20వ డివిజన్ కాంగ్రెస్ నాయకుల ఆద్వర్యంలో టిపిసిసి అధ్యక్షుడు ప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించిన హాత్ సే హాత్ జోడో యాత్రను ఆరో రోజులో భాగంగా స్థానికి డివిజన్ నాయకులతో, కాలనీ వాసులతో ప్రజలతో కలిసి కాశిబుగ్గ, తిలక్ రోడు, బిఎన్‌రావు కాలని, తదితర కాలనీలల్లో ఇంటింటా ఆడపడుచులను కలుస్తూ ప్రచారం నిర్వహించారు. డివిజన్ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ తూర్పు ఎమ్మెల్యే అవినీతి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించిన విషయాన్ని వివరిస్తూ పాదయాత్ర కొనసాగించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం దోచుకుంటుందని నియోజక వర్గాల్లో ఎమ్మెల్యేలు మంత్రులు దోచుకుంటున్నారని అన్నారు. వీల్లు చేసిన అప్పులతో రాష్ట్రంలోని ప్రజానీకానికి తలా ఒక్కంటికి సమారు లక్ష రూపాయల అప్పు తయారు అయ్యిందని, రెక్కాడితే డొక్కాడని పేద ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ ఇప్పటి వరకు పేద ప్రజలకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు రాష్ట్ర స్థాయిలో ఎక్కడా ఇవ్వకపోవడం వారి నిర్లక్ష్యానికి నిధర్శనం అన్నారు. ఉన్న ఇండ్లను కూల గొట్టి గుడిసెలో అయినా ఇరుగు పొరుగు వారితో బందువులుగా ఉన్న ప్రజల మధ్య డబుల్ బెడ్రూం పేరుతో రోడ్డున పడేశారని, కూల్చిన నాలుగు ఇండ్లకు ఒక్క ఇల్లుకూడా నిర్మించక పోయేసరికి ఇండ్లు కోల్పోయిన వారి మధ్య చిచ్చు పెట్టి కేసులు పెట్టుకునే కాడికి తీసుకు వచ్చిన ఘనత తూర్పు



ఎమ్మెల్యేదే అని అన్నారు. వరంగల్ తూర్పు ప్రజలు గమనించి రానున్న ఎన్నికలకు ఇదే ప్రచారంగా భావించి కోండా దంపతులను దీవించాలని, అప్పుడే తూర్పు భూకబ్జాదారుల నుండి గుత్తేదారుల నుండి కాపాడ గలరని అన్నారు. ఈ పాద యాత్రలో నల్గొండ రమేశ్, మీసాల ప్రకాశ్, మడిపెల్లి కృష్ణ, కూరతోట సదానందం, చిప్ప వెంకటేశ్వర్లు, కుసుమ సతీష్, కూచన రవిందర్, సయ్యద్ వసీం, మంతెన సునీత, గిరిగిరి పుష్ప, నారగోని స్వప్న తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# అవయవ దానంతో ఆరిపోయే జీవితాలకు వెలుగు

## డిఈవో బిడిఎ అధ్యక్షులు మల్లారెడ్డి



**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 15:** అవయవ దానంతో ఆరిపోయే జీవితాలకు వెలుగు నింపవచ్చని తెలంగాణ నేత్ర అవయవ దాతల అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపెల్లి గ్రామంలో నేత్ర ధాత వంగ రాజమ్మ కుటుంబ సభ్యుల అభినందన సభకు మల్లారెడ్డి ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతి చెందిన తర్వాత అవయవాలను కాల్చడం లేదా పూడ్చడం ద్వారా ప్రయోజనం ఉండదని అవయవ దానంతో పునర్జన్మ పొందవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ అవయవ దానం గురించి అలోచించాలని మృతి చెందిన ఎనిమిది గంటలలో అవయవ దానం చేయోచ్చని దివ్యాంగులకు నూతన జీవితాన్ని అందించిన వారం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంగల రాంచంద్రారెడ్డి, తెలంగాణ నేత్ర అవయవ దాతల అసోసియేషన్ ప్రదాన కార్యదర్శి శంకర్‌రావు, ఉపెందర్ రెడ్డి, ఎం.రవిందర్ రెడ్డి, డా.రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నపై మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది



**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 15:** తెలంగాణ రైతాంగంపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరిణిని అవలంబిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదరి శ్రీను అన్నారు. బుధవారం మండలంలో ఏర్పాటు చేసిన సిపిఐ మండల కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు, అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో రైతులను మరిచిందని రైతుల ఉత్పత్తుల ధరలు పెరిగినా పంటల భీమా పెంచక పోవడం దారుణం అన్నారు. కార్పోరేట్ సంస్థలకు తప్పా దేశంలోని నిరుపేధ ప్రజలను కేంద్రం ప్రభుత్వం పట్టించుకోక పోవడం భాధాకరం అని, సామినాథన్ కమీషన్ సూచనల మేరకు అమలుచేసి లిఖిత పూర్వకంగా హామీఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కొంగల రాంచద్రారెడ్డి, అరుణ, రమ, తిరుపతి, కృష్ణారెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

# డాక్టర్ విక్రమ్‌కు యంగ్ సైంటిస్ట్ అవార్డ్



**వేలేరు ప్రభాతవార్త ఫిబ్రవరి 15:** వాగ్దేవి గణపతి ఇంజనీరింగ్ కళాశాల నయీంనగర్ డీన్ డా. జి.విక్రమ్ కు పాండిచ్చేరి యూనివర్శిటీ వారు యంగ్ సైంటిస్ట్ కు ప్రదానం చేశారు. డా.విక్రమ్ అంతర్జాతీయ సెమినార్‌లో సొసైటీ ఫర్ ప్లాంట్ రీసెర్చ్, డాపార్మెంట్ ఆఫ్ బయో ఇఫర్మెంటిక్స్‌లో చేసిన రీసెర్చ్ పలితంగా ఈ ఆవార్డ్ దక్కిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ డా.సిహెచ్ దేవెందర్ రెడ్డి, డా.వాహిని దేవి, ప్రిన్సిపాల్ శ్రీశైలం. పి.హరిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండల బిజెవైఎం ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణ

**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 15:** హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల బిజెవైఎం ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణ ను నియవిస్తూ మండల బిజెవైఎం అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ నియామక పత్రాన్ని అందజేశాడు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ బిజెపిలో అంకిత బావంతో పార్టీ ఆదేశల మేరకు పని చేస్తే సముచిత గౌరవం లభిస్తుందని అందుకు తన నియామకమే సాక్షమని అన్నారు. పార్టీలో తాను చేసిన సేవలకు మండల అధిస్టానం ఈ భాధ్యతలు అప్పజెప్పిందని తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ అవకాశంను సద్వినియోగం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు తీగల భరత్, చాడ శ్రీనివాస్ రెడ్డి, బోమ్మ శ్రీరామ్, చక్రవర్తి, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతా వేడుకలు

## ముఖ్య అతిదిగా పాల్గోన్న మాలోతు శ్రీకాంత్

**వేలేరు ప్రభాతవార్త ఫిబ్రవరి 15:** మండల కేంద్రంలోని బండతండ గ్రామంలో సంత్ సేవాలాల్ 284వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ వాది మాలోతు శ్రీకాంత్ ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ సంత్ సేవాలాల్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని సమస్త ప్రజలకు అరాధ్యుడేనని అన్నారు. గిరిజనుల హక్కుల సాధనకై దశధిశను చూపి హైందవ ధర్మం గొప్పదని తెలియ జేయడానికే సేవాలాల్ జిన్మించి ఉంటారని చరిత్ర కారులు చెబుతారని గుర్తు చేశారు. బంజార జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేసిన మహనీయుడని ప్రతి ఒక్కరూ మన సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు. తండాలను గ్రామ పంచాయితీలుగా చేసి సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఒక్క తెలంగాణలో నిర్వహిస్తుందని ఈ ఘనతరాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్‌వాది పార్టీ స్టేషన్‌ఘన్ పూర్ నియోజక వర్గ ఉనాద్యాక్షులు మోకిన పల్లి చక్రపాణి, బండతండ గ్రామ కార్యకర్తలు మలోతు అనిల్, మాలోతు నాగరాజు, మురావత్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ అరాచక పాలనకు చరమగీతం పాడాలి

## హన్మకొండ జిల్లా ఇంచార్జీ మురళీధర్‌గౌడ్...నందనంలో ప్రజా గోస బిజెపి భరోసా శక్తికేంద్రాల కార్నర్ సమావేశం

**ఐనవోలు,ఫిబ్రవరి15,ప్రభాతవార్త** కేసీఆర్ అరాచక పాలనకు చరమగీతం పాడాలని హన్మకొండ జిల్లా ఇంచార్జీ మురళీధర్‌గౌడ్ కోరారు.బుధవారం మండలంలోని నందనం,రెడ్డిపాలెం గ్రామాల్లో బూతుల శక్తి కేంద్రం ఇంచార్జీ ముంజ వెంకన్న ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జీ మురళీధర్‌గౌడ్ హాజరై మాట్లాడారు.సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాల ఆశ చూపి అమలు కాని హామీలు ఇస్తూ ప్రజలను మభ్య పెడుతున్నారని విమర్శించారు. బడుగు బలహీన వర్గాల కోసం కేసీఆర్ చేసిందేమీ లేదన్నారు. దేశ రక్షణ కోసం నరేంద్రమోడీ పని చేయడంతో పాటు పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిందని, కుటుంబ పాలనతో స్వార్ధ రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రజల బిజెపిని ఆదరించి సుపరిపాలనను పొందాలని కోరారు. సమావేశంలో వర్ధన్నపేట నియోజకవర్గ కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అడ్డగట్ల రాజేంద్రప్రసాద్, బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ గుండపు యుగేందర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు బూర రమేష్‌గౌడ్, మెరుగు అనిల్‌కుమార్, నాయకులు, శక్తికేంద్రం ఇంచార్జీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సేవాలాల్ వేడుకల్లో ఎమ్మెల్యే ఆరూరి

**మామునూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 15:** సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు నగరంలోని 43వ డివిజన్‌లో బుదవారం ఘనంగా నిర్వహించిన ఉత్సవాల్లో బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ పాల్గొని ప్రారంభంచారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంత్ సేవాలాల్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని సమస్త ప్రజలకు అరాధ్యుడేనని అన్నారు. గిరిజనుల హక్కుల సాధనకై దశధిశను చూపి హైందవ ధర్మం గొప్పదని తెటియ జేయడానికే సేవాలాల్ జిన్మించి ఉంటారని చరిత్ర కారులు చెబుతారని గుర్తు చేశారు. బంజార జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేసిన మహనీయుడని ప్రతి ఒక్కరూ మన సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు. తండాలను గ్రామ పంచాయితీలుగా చేసి సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఒక్క తెలంగాణలో నిర్వహిస్తుందని ఈ ఘనతరాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిటి ప్లానర్ వెంకన్న, స్థానికి కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్, జలగం అనిత రంజిత్, గుండు చందన పూర్ణచందర్, డివిజన్ అధ్యక్షులు అక్కపెల్లి స్పందన్ గౌడ్, స్తానిక ప్రజలు బంజార కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే కేసీఆర్ ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

**జఫర్‌గడ్, ఫిబ్రవరి15 ప్రభాతవార్త :** పేద ప్రజల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. బుధవారం మండలంలోని కూనూరు, జఫర్‌గడ్ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. ఈసందర్భంగా మండలకేంద్రంలో కళ్యాణలక్ష్మీ పథకంకు సంబంధించి జఫర్‌గడ్‌లో ఒకేరోజు 107మంది లబ్ధిదారులకు చెక్కులను అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుదేలైపోతున్న పరిస్థితుల్లో పేదప్రజలకు రైతులకు ఇచ్చే సంక్షేమ కార్యక్రమాలు ఆపకుండా నిరంతరం అమలు చేస్తున్న గొప్ప మానవతా మూర్తి మన సీఎం కేసీఆర్ అని తెలిపారు. దేశంలోనే పేద, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కృషిచేస్తుంది బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. ఒకేరోజు కోటికిపైగా కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, మార్కెట్‌చైర్మన్ గుజ్జరి రాజు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు శంకర్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు రజిత, యాకయ్య, స్రవంతి, మొగిలి, గ్రామశాఖ అధ్యక్షులు శ్రీధర్‌రాజు పాల్గొన్నారు.

**- టీఆర్ఎస్ పార్టీలో చేరిన సర్పంచ్ వెంకటనర్సింగ్‌రావు..:**



జఫర్‌గడ్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బల్లెపు వెంకటనర్సింగరావు ఎమ్మెల్యే రాజయ్య సమక్షంలో బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా వెంకటనర్సింగరావును ఎమ్మెల్యే సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన నరపతీ ఒక్కరికి సముచిత స్థానం కల్పించి కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితుడనై ఈ గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఉద్దేశంతో పార్టీలో చేరడం జరిగిందన్నారు.

# తండాలను గ్రామపంచాయతీలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే

**-ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

**రఘునాథపల్లి, ఫిబ్రవరి15 ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమ సమయంలో ఇచ్చిన మాట విధంగా ప్రత్యేకరాష్ట్రం సిద్ధిస్తే తండాలను గ్రామపంచాయతీలుగా చేస్తానని ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ప్రతీ తండాను గ్రామపంచాయతీగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. బుధవారం మండలంలోని మంగలిబండ తండా గ్రామపంచాయతీ పరిధిలో కోయల్‌ఘడ్ క్షేత్రంలోని కోయల్‌ఘడ్ పీఠాధిపతి రమేష్ మహరాజ్ ఆధ్వర్యంలో బంజారా జాతిపిత, బంజారా ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవ వేడుకల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఎన్నడూ లేనివిధంగా బంజారా పండుగగా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కుంకీస్ పద్మ ప్రకాష్‌రెడ్డి, పొట్టిగుబ్బడి సర్పంచ్ జైతి రామ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**జనగామ టౌన్, ఫిబ్రవరి15 ప్రభాతవార్త :** లంబాడీ గిరిజనుల ఆరాధ్యదైవం నవసమాజ స్థాపకుడు సద్గురు శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి 284వ ఉత్సవాలను జనగామ జిల్లా రెండోవార్డు కౌన్సిలర్ వాంకుడోతు అనిత బికోసి నాయక్ వారి ఇంటివద్ద బోగ్‌బండారో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వార్డు కౌన్సిలర్ అనిత బికోజినాయక్ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యచందునాయక్ మాటాడుతూ శ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ అనంతపురం జిల్లా గుత్తి మండలం రాంజీ నాయక్ తండాలో బీమానాయక్, ధార్మినిబాయ్ దంపతులకు జన్మించారని, పన్నెండు సంవత్సరాల వయసులోనే సేవామార్గంకోసం పరితపించాడన్నారు. గోర్ సమాజ్‌గా పిలువబడే బంజారా, లంబాడీల బతుకుల్లో వెలుగునింపిన మహోన్నత వ్యక్తి సేవాలాల్ అని కొనియాడారు. గత నాలుగేళ్లుగా సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని, సేవాలాల్ మహరాజ్ జయంతి రోజున ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని లేని యెడల కనీసం గిరిజన ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగస్తులకు ఆన్‌డ్యూటీ సౌకర్యం కల్పించాలని డిమాండ్‌చేశారు. అదేవిధంగా60గిరిజన తండా గ్రామపంచాయతీలలో అధికారికంగా నిర్వహించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జాతిపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



**– పాలకుర్తిలో..:**

గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను బుధవారం మండలంలోని టీఎస్‌కె తండాలో సర్పంచ్ ధరావత్ బాలునాయక్, పూజారి ధరావత్ మంగ్యానాయక్, తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు పాల్‌సింగ్ పూల్‌సింగ్, డాక్టర్ రవిరాథోడ్, రమేష్‌బాలునాయక్, భాను, ధరావత్ వెంకన్న, బాలు, బాలాజీ, శ్రీనివాస్, ఆలునాయక్, వాసు, దేవా బాలాజీ పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ దిష్టిబొమ్మను దహనం చేయడం హేయమైన చర్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య దిష్టిబొమ్మను జనగామ సెంటర్‌లో దహనం చేయడం హేయమైన చర్యగా తెలంగాణ గెజిటెడ్, నాన్‌గెజిటెడ్ ఉద్యోగ సంఘాలు పేర్కొన్నాయి. బాణాపురంలోని రెండుపడకల గదుల కేటాయింపులలోజరిగిన సంఘటనలో ఎలాంటి నిజానిజాలు తెలుసుకోకుండా దిష్టిబొమ్మ దహనం చేయడం బాధాకరమని అన్నారు. జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తున్న ఆయన నిత్యం ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారంకోసం అందుబాటులో ఉంటున్నారని, అలాంటి ఉన్నత మైన వ్యక్తిని దూషించడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఏదైనా సమస్య పరిష్కారం కోసం చట్టబద్ధంగా వివిధ కోణాల్లో కూర్చుని చర్చించుకుని లేదా ఇతర పద్ధతుల ద్వారా సమస్యల పరిష్కారం కోసం అందరికి సమాన హక్కుగా ఉంటాయని వారుతెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని, నిత్యం జిల్లా అభివృద్ధికి కృషిచేస్తున్న జిల్లా పాలనాధికారి, జిల్లా యంత్రాంగం యొక్కవిధులకు భంగం కలుగకుండా భవిష్యత్‌లో చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈసంఘటనపై జిల్లా కలెక్టర్‌ను కలిసి ఆయనకు వారు సంఘీభావం తెలిపారు. ఇలాంటి చర్యలను అన్ని ఉద్యోగ సంఘాలు ఖండిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు అంజద్‌అలీ, ప్రధాన కార్యదర్శి ఎన్.కోర్నెలియస్, ఆర్డీవో సిహెచ్.మధుమోహన్, డీఆర్‌డీవో జి.రాంరెడినడ, సీపీవో ఇస్మాయిల్, బీసీవెల్ఫేర్ రవీందర్, ఈడీఎస్‌సి కార్పోరేషన్ వెంకన్న, డీఏవో వినోద్‌కుమార్, డీసీఎస్‌వో రోజారాణి, హార్టికల్చర్ అధికారిని కెఆర్.లత, డీపీసీ జీఎం రమేష్, డీపీవో వసంత, జిల్లాలోని అధికారులు పాల్గొన్నారు.

## జనగామ వార్త

# బీజేపీ నాయకులు చవట దద్దమ్మలు

**- ఎమ్మెల్సీ కడియం**



**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి15 ప్రభాతవార్త :** బీజేపీ నాయకులు చవట దద్దమ్మలని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని జిట్టెగూడెం గ్రామశివారునగల మల్లన్నగండి కుడికాలువ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడారు. కుడికాలువ దిగువన ఉన్నటువంటి తాటికొండ, మీదికొండ, రాఘవపూర్, చాగల్లు గ్రామాలలోని దాదాపు 8వేల ఎకరాలకు సాగునీరు అందించడానికి 32కోట్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కృషిచేస్తున్న సీఎం కేసీఆర్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండిసంజయ్‌లు విమర్శించడం సరికాదన్నారు. దమ్ముంటే రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు తీసుకరావాలని హితవు పలికారు. బీజేపీ నాయకులకు దమ్ముంటే తెలంగాణలో గిరిజన యూనివర్సిటీ, భయ్యారం ఉక్కుఫ్యాక్టరీ, కాజీపేట కోచ్‌ఫ్యాక్టరీ,కాళేశ్వరంకు జాతీయహోదా కల్పించాలని సవాల్ విసిరారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నది బీజేపీ ప్రభుత్వం అన్నారు. కార్యక్రమంలో ఎడవెల్లి కృష్ణారెడ్డి, బెలిదె వెంకన్న, పోగుల సారంగపాణి, నాగరబోయిన మణెమ్మ యాదగిరి, రూప్లనస్యక్, ఎంపీటీసీ రజాక్ యాదవ్,కరుణాకర్‌రావు, సరిత, రాపోలు మధుసూదన్‌రెడ్డి, మారజోడురాంబాబు, రాజేష్‌నాయక్ పాల్గొన్నారు.

# ఆర్‌టీసీ పథకాలపై ప్రజలకు అవగాహన



**చిల్పూర్, ఫిబ్రవరి15 ప్రభాతవార్త :** మండలంలో వరంగల్ 1డిపో పరిధిలోని గ్రామాలు మల్కాపూర్, కొండాపూర్, లింగంపల్లిలో టీఎస్‌ఆర్‌టీసీ కళాబృందం వారు బుధవారం తమ యొక్క కళాప్రదర్శనను నిర్వహించారు. డిప్యూటీ ఆర్ఎం కృపాకర్‌రెడ్డి సారథ్యంలో వరంగల్ 1 డిఎం పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆర్‌టీసీ యొక్క పథకాలను కళాబృందం వారు గ్రామ ప్రజలకు వివరించారు. స్కూల్ పిల్లలకు ఉచిత బస్‌పాసులు, కాలేజీ పిల్లలకు రాయితీతోకూడిన పాసులు, వికలాంగులకు 50శాతం రాయితీతో ప్రయాణానికి అనుమతి తదితర కేటాయింపులు, సౌకర్యాలను టీఆర్ఎస్ ఆర్‌టీసీ కల్పిస్తుందని కళాబృందం సభ్యులు ఆర్.సాంబయ్య, శంకర్ వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలను ఉత్తేజపరుస్తు తమ యొక్క నైపుణ్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో సీఆర్సీ యాదగిరి, సేఫ్టీవార్డెన్ డి.యాదగిరి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హిందూవాహిని ఆధ్వర్యంలో వీరశివాజీ శోభాయాత్ర



**జనగామ కల్చరల్, ఫిబ్రవరి15 ప్రభాతవార్త :** ఈనెల 19న శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని బుధవారం కాసోజు రాజేశ్వర చార్యులుచే శోభయాత్రకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా హిందూవాహిని జిల్లా అధ్యక్షుడు సంతోష్‌కుమార్ మాట్లాడుతూ ప్రతియేటా మన జనగామ జిల్లాకేంద్రంలో రైల్వేస్టేషన్‌నుంచి బస్టాండ్ చౌరస్తా వరకు హిందూవాహిని ఆధ్వర్యంలో వీర శివాజీ శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందని, ఈ యాత్రలో హిందూవాహిని కార్యకర్తలు ఉత్సాహంతో పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పిట్టల సత్యం, హిందూవాహిని నగర అధ్యక్షులు గాదం రాకేష్, కార్యదర్శులు కంచర్ల పవన్‌కళ్యాణ్, ఉదయ్, యువ వాహిని పగిడిపల్లి రాజు, శ్రీకాంత్, అర్జున్ పాల్గొన్నారు.




## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

*కాటారం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర కళశాలలో సద్గురు సేవాలాలన మహరాజ్ 284వ జయంతిని పురస్కరించుకొని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళశాల ప్రిన్సిపాల్ హెచ్.రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ సిరిసిల్ల శ్రీనివాస్‌లు భోగ్ బండారో పూజలో పాల్గొని సద్గురు సేవాలాల్ మహరాజ్ చేసిన, తెలిపిన గొప్ప సేవను కొనియాడారు. సద్గురూ చూపిన మార్గం, జీవ సూత్రాలను తెలుపుతూ, ఆయన సాక్ష్యత్తూ భగవత్ స్వరూపుడని, విద్యార్థులకు తెలియజేశారు. అదేవిధంగా కళశాల సేవాలాలన కమిటీ అధ్యక్షులు హెచ్.హరిపుషన్, ఉపాధ్యక్షులు డి.గోపాల్ మాట్లాడుతూ..ఆచార వ్యవహారాలను, టుకరి, కాలి, ఫెటియా, వారకడి, బలియా, టోపలి, బురియా, హాస్లీ, వస్త్రధారణలను వివరించిన విధానం విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈకార్యక్రమంలో కళశాల అధ్యాపక, ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థులందరూ పాల్గొని విజయవంతం చేశారు.

**మహముత్తారంలో** : గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ 284వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మహముత్తారం మండలంలోని బంజారా యువకుల ఆధ్వర్యంలో బుధవారం జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో హట్కర్ దేవ్‌సింగ్ నాయక్, ఆలోత్ రుబ్బిన్ నాయక్, ప్రశాంత్, గోపి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సమర్థవంతంగా పూర్తి చేయాలి

**-జెడ్పీ సిఈఓ మార్కం రఘువరణ్**

*మహముత్తారం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

మమముత్తారం మండలంలోని కనుకునూర్ గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి మార్కం రఘువరణ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..కంటి వెలుగు కార్యక్రమాన్ని సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అందుకుగాను అన్ని శాఖలు కలిసి పని చేసి జనాలను కంటి పరీక్ష చేయించుకునేలా ప్రేరేపించాలని తెలిపారు. మన రాష్ట్రంలో మన జిల్లా అంద రహిత జిల్లాగా మారుటకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని తెలిపారు. ఈకార్యక్రమంలో జెడ్పీ సిఈఓ రఘువరన్‌తో పాటు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏలేశ్వరం రవీంద్రనాథ్, క్యాంప్ డాక్టర్‌లు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

*మల్హర్‌రావు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

మండలంలోని కొండంపేట గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి బుధవారం సర్పంచ్ అడ్డేరి కుమార స్వామి శంకుస్థాపన నిర్వహించినట్లుగా తెలిపారు. గ్రామ పంచాయతీలోని సీసీ రోడ్లకు ఎన్ఆర్ఈజిఎస్ పథకం కింద రూ.10లక్షల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అన్నం పెడితే అక్కసు ఎందుకు..!

**-విద్యార్థుల ఆకలీ తీర్చడాన్ని రాజకీయం చేస్తుండ్రు..**

**-సాయం చేయరూ..చేసే వారిని అడ్డుకుంటారా**

**-విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకుల ధ్వజం**

*కాటారం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



అన్నం పెడితే అక్కసు ఎందుకని, విద్యార్థుల ఆకలీ తీర్చడాన్ని రాజకీయం చేస్తున్నారని అన్నారు. సాయం చేయరు, చేసే వారిని అడ్డుకుంటారా అని అన్నారు. పేదోడికి ఏనాడు రూపాయి సాయం చేయని శ్రీధర్‌బాబు ఆనాడు మున్నూరు కాపుల గురించి అసెంబ్లీలో ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు అన్నం పెడితే కాంగ్రెస్ నాయకులు అక్కసు వెల్లగక్కుతున్నారని బిఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఈసందర్భంగా బుధవారం కాటారం మండలకేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడిన తీరుపై బిఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పేదోడి ఆకలి తీర్చాలనే సంకల్పంతో ట్రస్టు ద్వారా సేవలందిస్తుంటే ఓర్చుకోలేక పోతున్నారన్నారు. కళశాలల్లోని పేద విద్యార్థుల ఆకలి తీర్చేలా పుట్ట లిగమమ ట్రస్టు ద్వారా మధ్యాహ్న భోజనం పెడుతుంటే దానిని ఎన్నికల స్టంట్ అంటూ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. రాజకీయాల్లోకి రాకముందే ట్రస్టు సేవలు ప్రారంభించిన విషయం కాంగ్రెస్ తెలుసుకోవాలన్నారు. ఎన్నికలు వస్తే కానీ ప్రజల ముందుకు రాని శ్రీధర్‌బాబు నేడు మాత్రం వెనుకుండి ఆపార్టీకి చెందిన బడుగు బలహీన వర్గాల నాయకులతో విమర్శలు చేయడం నీచ రాజకీయాలకు నిదర్శనమన్నారు. 40ఏండ్లు అధికారంలో ఉండి అనేక పదవులు పొందారే కానీ నాటి నుండి నేటి వరకు పేదోడికి ఎందుకు సాయం చేయలేదని ప్రశ్నించారు. సాయం చేయరూ చేసే వారిని అడ్డుకుంటారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏనాడు కూడా పేదోడికి రూపాయి సాయం చేయకపోగా నేడు ట్రస్టు ద్వారా అనేక సేవలు చేస్తున్నా జెడ్పీ ఛైర్మన్ పట్టు మధును విమర్శించడం ఎంతవరకు సమంజసమని అన్నారు. నియోజకవర్గంలో బహుజనులంతా ఏకమవుతున్నారని, బహుజన వాదం బలపడుతుందని గ్రహించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ప్రస్తుతం మాత్రం అనేక అంశాలను ప్రస్తావిస్తున్నాడని, అభివృద్ధి విషయంలో ఏమీ మాట్లాడకుండా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నాడన్నారు. శ్రీధర్‌బాబు ఆనాడు ప్రభుత్వ హయంలో మున్నూరు కాపులు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. కేవలం నియోజకవర్గంలో మారుతున్న పరిస్థితులను గుర్తించి మున్నూరు కాపుల సంక్షేమం కోసం మాట్లాడుతున్నాడే తప్ప మన వర్గాలపై ప్రేమలేదన్నారు. ఎమ్మెల్యేగా గెలిచినా ఓడినా పుట్ట మధు స్థానికంగా ఉంటూ నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి అండగా నిలుస్తున్నారని, పుట్ట మధును, ట్రస్టు సేవలను విమర్శించే ముందు కాంగ్రెస్ నాయకులు ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. ఈసమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, మంథని నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, కాటారం సబ్ డివిజన్ యూత్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్, కాటారం మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండగోర్ల వెంకటస్వామి, సీనియర్ నాయకులు మందల లక్ష్మారెడ్డి, ఊర వెంకటేశ్వర రావు, దబ్బెట రాజేష్, బాలరాజు, చీమల వంశీ, బొడ్డు రాజబాపు, శేఖర్, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుట్ట లింగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**-నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరవ్వాలని జవ్వాజి పిలుపు**

**-పలిమెలలో జాబ్‌మేళా గోడ ప్రతుల ఆవిష్కరణ**

*పలిమెల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



పుట్ట లింగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 20న మంథనిలో జరిగే మెగా జాబ్‌మేళాకు నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరు కావాలని జాబ్‌మేళా గోడ ప్రతులను బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు వ్యక్తిగత సహయకులు రఘుప్రసాద్‌తో కలిసి బిఆర్ఎస్ పార్టీ పలిమెల మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి ఆవిష్కరించారు. 8వ తరగతి నుండి పిజి వరకు చదివిన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, అన్ని రకాల బహుళజాతి కంపెనీలతో పాటు స్థానిక కంపెనీలలో ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని వెల్లడించారు. హైదరాబాద్‌తో సహ కరీంనగర్, వరంగల్, గోదావరిఖని, మంథని, భూపాలపల్లిలాంటి ప్రాంతాల్లో ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల నిరుద్యోగ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని మెరుగైన ఉపాధి అవకాశాలు దక్కించుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు సర్పంచ్‌లు జవ్వాజి పుష్పలత-తిరుపతి, ఆలం సత్యనారాయణ, చీడెం నాగయ్య, నాయకులు మడే సత్యనారాయణ, గుమ్మడి శంకర్, అగ్గు శ్రీనివాస్, సంతోష్, ఎర్ర ముత్తయ్య, కిష్టస్వామి, అన్ని గ్రామశాఖల అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాచారం కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

**-గ్రామ అధ్యక్షునిగా కన్నూరి రవి**

*మల్హర్‌రావు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

మండలంలోని నాచారం గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఎంపిపి చింతలపల్లి మల్హార్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్యల ఆధ్వర్యంలో బుధవారం నియమించినట్లు వెల్లడించారు. గ్రామశాఖ అధ్యక్షునిగా కన్నూరి అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఐత రాజిరెడ్డి, మాజీ ఎంపిపి ఇస్నపు రవి, అన్నాన్‌పల్లి సర్పంచ్ జగన్ నాయక్, ఉపసర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## సబ్ సెంటర్‌ల నిర్మాణానికి నిధులు మంజూరు

**-ఎంపిపి బి.రాణిబాయి-రామారావు**

*మహదేవపూర్(కాటారం), ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం, అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలోని నాలుగు వైద్య సబ్‌సెంటర్‌ల నిర్మాణానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు రూ.80లక్షలు మంజూరు చేశారని ఎంపిపి బి.రాణిబాయి-రామారావు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం, అంబట్‌పల్లి, పలిమెల, నీలంపల్లి సబ్‌సెంటర్‌ల నిర్మాణానికి ఒక్కో సెంటర్‌కు రూ.20లక్షల చొప్పున మంజూరు చేశారని ఎంపిపి పేర్కొన్నారు. ఉమ్మడి మండలంలోని తొమ్మిది సబ్ సెంటర్‌లకు నిధులు మంజూరు చేయాలని మంత్రి హరీష్ రావుకు వినతి పత్రం సమర్పించగా నాలుగు సబ్ సెంటర్‌లకు నిధులు మంజూరు చేశారని, మరో నాలుగు సెంటర్‌లకు త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని ఎంపిపి పేర్కొన్నారు. నిధులు మంజూరు చేసిన మంత్రికి ఎంపిపి కృతజ్ఞతలు తెలిపారు.

## కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం

*మల్హార్‌రావు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

మండలంలోని కొయ్యూరు గ్రామ పంచాయతీ పరిధిలోని మానేరు, దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న నైనగుళ్ల మహ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఈనెల 18న మహశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే ఆరవ శివ పార్వతుల కళ్యాణ మహోత్సావానికి ఆలయ కమిటీ సభ్యులు మీడియాకు ప్రత్యేక ఆహ్వానం పలికారు. ఈసందర్భంగా బుధవారం ఆహ్వాన పత్రికను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్, ఐజేయు జిల్లా కోశాధికారి చింతల కుమార్ యాదవ్, మండల కమిటీ సభ్యులు చొప్పరి రాజుకు ఆహ్వాన పత్రికను అందజేశారు. మహోత్సవానికి ఏకశిల నైనగుళ్లు సర్వాంగ సుందరంగా ముస్తాబైనట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



# బంజారాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు

### జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర



*భూపాలపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బంజారాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయటం జరుగుతుందని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. జంబారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284 జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని భారత్ పంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్య అతిధిగా భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బంజారా ప్రజల సాంప్రదాయా పద్దతిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ దేశం గర్వించదగిన గొప్ప ఆద్యాత్మిక వేత్త సంఘ సేవకులు శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ సామాన్యునిగా పుట్టి అసామన్యునిగా ఎలా ఎదగాలో ఆచరించి చూపిన మహానుభావుడు సంత్ శ్రీ సేవాలాల్ అని కొనియాడారు. మనిషి మనిషిగా ఎదగాలో నేర్పిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శవంతమైన జీవితాన్ని అందరూ ఆచరించాలని సూచించారు. సేవాలాల్ మహారాజ్ ప్రజల మేలు కొరకు అనేక ఉద్యమాలు చేపట్టారని అదే విధంగా సీఎం కేసిఆర్ వారి అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయటం జరుగుతుందని అన్నారు. గిరిజన తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయటంతో పాటు అనేక అభివృద్ధి నిధులను విడుదల చేశారని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అనేక మందికి ప్రజా ప్రతినిధులుగా అవకాశం కల్పించటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అద్యక్షుడు బానోతు రాజునాయక్, గౌరవ అద్యక్షుడు నంగావత్ రాజేష్‌నాయక్, ప్రధాన కార్యదర్శి అజ్మీర తిరుపతి నాయక్, ఉపాధ్యక్షులు లావుడియా హరిభూషణ్, ఇస్లావత్ దేవన్, గుజురోత్ రాజునాయక్, అజ్మీర సమ్మయ్య, బానోతు జుమ్మునాయక్, నంగావత్ సుమన్, అజ్మీర శ్రీనివాస్, బానోతు బిక్యానాయక్, అజ్మీర శంకర్‌నాయక్, బానోతు జుమ్మునాయక్, అజ్మీర రాజునాయక్, భూక్యా రాజునాయక్, బానోతు జవహర్‌లాల్ నాయక్, ప్రచార కార్యదర్శులు బానోతు రాకేష్, నంగావత్ ప్రకాష్, బానోతు దేవేందర్, బానోతు రాజేశ్వర్, నంగావత్ భాస్కర్, నంగావత్ తిరుపతి, అజ్మీర కిరణ్‌నాయక్, నంగావత్‌రాజేందర్, లావుడ్య మొగిలి, కార్యదర్శులు అజ్మీర జైపాల్‌నాయక్, లావుడియా మధుకర్‌నాయక్, అంగోత్ నాగ్య నాయక్, గుగులోత్ రామ్‌కిషన్, గుగులోత్ సుందర్, బానోతు సమ్మయ్య, వాంకుడోత్ లక్పతినాయక్, భూక్య రాజునాయక్, తిరుపతి నాయక్, కార్యనిర్వాహకులు బానోతు సేవానాయక్, నంగావత్ రాజునాయక్, గుగులోతు సంతోష్‌నాయక్, ధరావత్ రాజునాయక్, సహాయ కార్యదర్శి ఇస్లావత్ రాజునాయక్, అజ్మీర సారయ్యనాయక్, నంగావత్ నానునాయక్, బానోతు రాజేందర్‌లతో పాటు పెద్ద ఎత్తున బంజార మహిళలు తరలివచ్చారు.

# నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్లాట్స్ పంపిణీ

*మల్హర్‌రావు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



మండలకేంద్రమైన తాడిచర్లలోని కాపురం ఓసిపి బ్లాక్-1 ఉపరితల బొగ్గుగనిలో ఇండ్లు కోల్పోయిన తాడిచర్ల ఎస్సీ కాలనీ నిర్వాసితులకు బుధవారం భూపాలపల్లి ఆర్డీఓ కె.శ్రీనివాస్, ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు, తహశీల్దార్ శ్రీనివాస్ ఆర్‌అండ్‌ఆర్ పునరావాస ప్లాట్లను 60మంది లబ్దిదారులకు అందజేశారు. పునరావాస కాలనీలో నిర్వాసితుల కోసం 11.38ఎకరాల పట్టా భూమిని కొనుగోలు చేశారు. ఓసిపిలో పూర్తిగా కోల్పోయిన ఆదివాసీ గిరిజన గ్రామమైన కాపురం భూనిర్వాసితులు 52మంది గిరిజనులకు మాత్రమే గత సంవత్సరం డిసెంబర్‌లో పునరావాస స్తలాలు పంపిణీ చేయగా ప్రస్తుతం మాత్రం తాడిచర్ల ఎస్సీ కాలనీలో 42 గృహాలు కోల్పోగా 60మందికి ఇండ్ల స్థలాల హక్కు పత్రాలను పంపిణీ చేశారు. ఎస్సీ కాలనీ, కాపురం గ్రామంలో 268మందికి ఆర్‌అండ్‌ఆర్ పునరావాస ప్యాకేజీ చెక్కులు పంపిణీ చేయగా స్థలాల కేటాయింపులో మాత్రం ఎస్సీ కాలనీ 60మంది కాపురం ఆదివాసీ 52మందికి మాత్రమే స్థలాలు పంపిణీ చేయడంతో మిగతా నిర్వాసితులకు ఇంకా ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాల్సి ఉంది. ఈపునరావాస పంపిణీ కార్యక్రమ ంలో ఎంపిటీసీ-1 రావుల కల్పన-మొగిలి, సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, ఉపసర్పంచ్ ఇందారపు చంద్ర య్య, భూనిర్వాసితుల సంఘం అధ్యక్షుడు దండు రమేష్, ఏఎమ్మార్ సిపిఆర్ఓ మల్లేష్, గిర్ధావర్ సరిత, జెన్‌కో అధికారులు, రెవెన్యూ సిబ్బంది, నిర్వాసితులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల భూములను లాక్కోవటం హేయమైన చర్య

### కొనసాగుతున్న జర్నలిస్టుల నిరాహార దీక్షలు



*భూపాలపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

జర్నలిస్టులకు కేటాయించిన భూములను లాక్కోవటం హేయమైన చర్య అని మాకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు మాకే కావాలని కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులు చేపట్టిన నిరాహార దీక్షలు బుధవారం నాటికి 14వ రోజుకు చేరాయి. కాగా బుధవారం చేపట్టిన నిరాహార దీక్షలకు తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య, రైతు ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ కర్నాటకపు సమ్మయ్య, మాల మహనాడు జిల్లా కన్వీనర్ పీక కిరణ్, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్ తదితరులు మద్దతు పలికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భూపాలపల్లి మండల విలేకరులకు ఇండ్ల స్థలాలను కేటాయించగా స్వరాష్ట్రంలో అధికారంలో కొనసాగుతున్న కేసిఆర్ ప్రభుత్వం అట్టి స్థలాలను లాక్కోవాలని చూడటం పట్ల తీవ్రంగా ఖండించారు. భూపాలపల్లి మండలంగా కొనసాగిన సమయంలో 2013లో ప్రభుత్వం జర్నలిస్టులకు ఇంటి స్థలాలను అప్పటి తహసీల్ధార్ కేటాయించటం జరిగిందని వెల్లడించారు. కాగా జిల్లా ఏర్పాటు అనంతరం కలెక్టర్ కార్యాలయం నిర్మాణం చేపట్టగా ఇతర నిర్మాణాల కోసం జర్నలిస్టుల పట్టాలను కలెక్టర్ రద్దు చేయటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఎటువంటి వేతనాలు లేకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న కలం కార్మికులకు సంబందించిన పట్టాలను రద్దు చేయటం సరికాదని అన్నారు. నిభందనల ప్రకారం జర్నలిస్టులకు పట్టాలు ఇవ్వగా, కొంత మంది నిర్మాణాలు చేపట్టిన క్రమంలో తిరిగి స్వాధీనం చేసుకోవాలని అధికారులు, టిఆర్ఎస్ ప్రతినిధులు కుమ్మక్కు అయి ప్రయత్నాలు చేయటం సరికాదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకు చిత్తశుద్ధి ఉంటే నిరంతరం ప్రజల సమస్యల కోసం శ్రమిస్తున్న కలం కార్మికులకు ప్లాట్లు ఇవ్వటంతో పాటు ఇండ్లు నిర్మించుకోవటం కోసం నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పట్టాలను తిరిగి కొనసాగించాలని లేని పక్షంలో జర్నలిస్టులు చేపట్టే నిరసన ఆందోళన కార్యక్రమాలకు మద్దతుగా ఉంటామని వారు ప్రకటించారు. రానున్న రోజులలో జర్నలిట్లు సమస్యను పరిష్కరించని పక్షంలో రానున్న రోజులలో ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని ప్రకటించారు. ఈ దీక్షలలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.




## కాటారం సబ్ డివిజన్‌లో కాఫర్ వైర్ చోరి

### -వరుస చోరీలకు పాల్పడుతున్న దుండగులు

*కాటారం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని గంగారం, దామెరకుంట గ్రామ శివార్లలోని పంట పొలాల్లో గల విద్యుత్ ట్రాన్స్‌పార్మర్లను గుర్తు తెలియని దుండగులు పగులగొట్టి కాఫర్ వైర్‌ను చోరీ చేసినట్లు రైతులు తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. ఈక్రమంలో రైతులు రోజు వారిలో భాగంగా మంగళవారం తెల్లవారు జామున పొలాల వద్దకు వచ్చి చూసే సరికి ట్రాన్స్‌ఫార్మర్‌లు పగులగొట్టి కాఫర్ వైర్‌ను ఎత్తుకెళ్లినట్లు ఉన్నాయని తెలిపారు. చోరికి గురైన కాఫర్ వైర్‌ల విలువ సుమారు రూ.2లక్షల వరకు ఉంటుందని విద్యుత్ లైన్‌మెన్ ప్రవీణ్ తెలిపారు. సంఘటనపై ట్రాన్స్‌కో అధికారులు పోలీస్ స్టేషన్లఓ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాగా గత కొన్ని రోజుల క్రితం మహదేవపూర్, మలహర్ రావు మండలాల్లో సైతం చోరీలు జరిగినట్లు రైతులు తెలుపుతున్నారు. కాగా ఇప్పటికే కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మండలాల్లో కాఫర్ వైర్ దొంగతనాలకు పాల్పడడం కొనసమెరుపు.

## కులమతాంతర వివాహాలతో సమసమాజ స్థాపన

*భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



కుల మతాంతర వివాహాలతోనే సమ సమాజ స్థాపన జరుగుతుందని కేవిపిఎస్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ అన్నారు. ప్రేమికుల దినోత్సవంను పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆత్మీయ సమ్మెళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జిల్లా అద్యక్షుడు ఇసునం మహేందర్ అద్యక్షత వహించగా దేవేందర్ మాట్లాడుతూ సమాజంలోని కుల, మతాలను ఎదిరించి ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఎదిరించి ప్రేమ వివాహం చేసుకోని జీవించటం ఈ సమాజానికి ఆదర్శంగా నిలవటం అబినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా కులమతాంతర వివాహాల జంటలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, రాజేందర్, రాజన్న, రమేష్, రాజశేఖర్, సుజాత, మౌనిక, దామెర కిరణ్, రామస్వామి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గైర్హాజర్ కార్మికులకు కౌన్సిలింగ్

*కోల్‌బెల్ట్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



భూపాల పల్లి ఏరియాలో గైర్హాజర్ కార్మికులకు బుధవారం జీఎం బళ్లారి శ్రీనివాసరావు కౌన్సిలింగ్ నిర్వహిం చారు. భూపాల పల్లి ఏరియాలోని గనులలో గైర్హాజర్ అవుతున్న కార్మికుల కుటుంబాలతో జీఎం బళ్లారి శ్రీనివాసరావు, పర్సనల్ మేనేజర్ అజ్మీర తుకారాం తదితరులు కౌన్సిలింగ్ నిర్వహించటం జరిగింది. ఏరియాలోని వృత్తి శిక్షణ కేంద్రంలో జరిగే కౌన్సిలింగ్‌కు 01.01,2022 నుండి 31.12.2022 వరకు 50 మస్టర్ల కన్నా తక్కువ కలిగిన వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించి సక్రమంగా విధులకు హాజరు కావాలని సూచించారు. సింగరేణి తరపున విధులకు హాజరయ్యే కార్మికులకు తోడ్పాటును అందిస్తుందని అన్నారు. తెలంగాణలోని సింగరేణి పరిశ్రమలో ఉద్యోగం చేస్తున్నందున సక్రమంగా విధులకు హాజరు కావటంతో పాటు ఉత్పత్తి ఉత్పాదకతకు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కౌన్సిలింగ్‌లో ప్రేరణ సలహాదారులు డాక్టర్ శశికుమార్, ఎస్ఈ వసంత్‌కుమార్, పర్సనల్ మేనేజర్ బి శివకేశవరావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్యాం ప్రసాద్, యూనియన్ నాయకులు బడితెల సమ్మయ్య, చంద్రమౌళి, సేవా కార్యదర్శి లక్ష్మి, సభ్యురాలు అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

*మహబూబాబాద్, ప్రభాతవార్త:*
సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి సందర్భంగా బుధవారం పెద్ద ఎత్తున గిరిజనులు మహబూబాబాద్‌లోని తహశీల్దారు కార్యాలయం నుండి అనంతారం శివారులో ఉన్న సేవాలాల్ మహారాజ్ ఆలయం వద్దకు ఎమ్మెల్యే శంకర్‌నాయక్ దంపతులు గిరిజన నృత్యాలతో, ఎడ్లబండిపై వివిధ గ్రామాల నుండి పెద్దఎత్తున వచ్చిన గిరిజనులతో కలసి ఊరేగింపుగా వెళ్లారు. ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. బంజార జాతిని చికటి నుండి వెలుగులోకి తీసుకొచ్చిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని కొనియాడారు. ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని



అనంతపురం జిల్లా గుత్తిసమీపంలోని రాంజీనాయక్ తండాలో 1739ఫిబ్రవరి 15న జన్మించారని తెలిపారు. సంత్‌సేవాలాల్ మహారాజ్ క్రమశిక్షణ కలిగిన బాలజ్ఞానిగా, బంజార జాతి కులదైవంగా భావించే సాత్ భవానీ ఏడుగురు దేవతలలో ఒకరైన మోరమ్మ యాడ్ కి భక్తిభావం కలిగినవాడు అని అన్నారు. 18వ శతాబ్దంలో సంబంవించిన కరువుతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న బంజారా జాతికి ధైర్యం, భరోసానిచ్చి భవిష్యత్తుకు బాట వేసిన వ్యక్తి సంత్‌సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. మహారాజ్ గంజ్ అనే ప్రాంతంలో చిన్నపిల్లలు, గొద్దుగోదా చనిపోతుంటే వాటికి నాటువైద్యం చేసి బతికించిన సందర్భంలో సంత్‌సేవాలాల్ మహారాజ్‌ను దైవంగా భావించారన్నారు. బంజారాల పూజావిధానం, పండుగలు చేసుకునే విధానం, పెళ్లి ఆచారాలు ఒక క్రమపద్ధతిలో కూర్చిన మహాజ్ఞాని సేవాలాల్ మహారాజ్ అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, బిఆర్ఎస్ నాయకులతో పాటు అనేకమంది గిరిజనులు పాల్గొన్నారు.

# డోర్నకల్ వాసులకు కంటి నుండి కునుకులేకపాయే

**-కోతుల బెడదతో బెంబెలెత్తున్న ప్రజలు**

**-నివారణ చర్యలు చేపట్టాలని కొరుతున్న బాధితులు**

*డోర్నకల్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:*
ఒకప్పుడు వ్యవసాయ భూములల్లో వేరుశనగ, పెసల్లు, మొక్కజోన్న ఇతర వాణిజ్య పంటలు రైతులు ఎలాంటి భయాందోళనలు లేకుండా సాగుచేసుకునేవారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. కారణం ఎక్కడ చూసినా కొతుల బెడదతో వాణిజ్యపంటలు సాగుచేయాలంటే రైతులు భయపడుతున్నారు. అందుకే గత కొద్దిరోజులుగా వాణిజ్య పంటలు సాగుచేయకుండా వరితోపాటు మిర్చి ఇతర పంటలను సాగుచేస్తున్నారు. దీంతో పప్పుదాన్యాల కొరత ఏర్పడుతుంది. ఇది ఇలా



ఉండగా డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలో ఒకప్పుడు కోతుల బెడద లేకపోవడంతో ప్రజలు ఇంటిముందు ప్రశాంతంగా ఉంటూ, ఇంటి తలుపులు వేయకున్నప్పటికీ ఎలాంటి ఆందోళన చెందకపోయేది. ఇప్పుడు అలా కాకుండా గత కొన్ని సంవత్సరాల నుండి పట్టణంలో ఎక్కడ చూసినా కొతుల గుంపుతో భయాందోళన చెందుతున్నారు. ఒంటరిగా బయటకు వెళ్లాలంటే జంకిపోతున్నారు. అనేకసార్లు ప్రజలపై దాడులు చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇంటిలో ఆహార పదార్థాలు ఏర్పాటు చేసుకొని ఇంటి తలుపు తీసి ఉంటే చాలు ఇంట్లో జోరబడి తీసుకెళ్తున్న సందర్భాలున్నాయని పట్టణ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతుల బెడద నుండి కాపాడాలని గతంలో అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా ఫలితం లేదని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు కోతుల బెడద నుండి కాపాడాలని వేడుకుంటున్నారు.

## సేవాలాల్ జయంతి పండ్ల పంపిణీ



*మహబూబాబాద్(నెహ్రూ సెంటర్),ఫిబ్రవరి15,ప్రభాతవార్త:*
సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 284వ జయంతి సందర్భంగా బుధవారం గ్లోబల్ పీస్ ఫౌండేషన్, బాలునాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఇంటర్నెషనల్ ఆధ్వర్యంలో అనాదలకు, వృద్దులకు, వికలాంగులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. సంస్థ జాతీయ అధ్యక్షులు బాలునాయక్ మాట్లాడుతూ.. వీరందరికోసం దాతలు, ప్రజాప్రతినిధులు చొరవచూపి పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి సహాయం చేసినప్పుడే సమాజం పురోగతిని సాదిస్తుందని అన్నారు. సేవాలాల్ మహరాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ జాతీయ ఉపాధ్యక్షులు గుగులోతు వేణుగోపాల్, భూక్య సురేందర్‌నాయక్, దరావతు వాసు, శ్రీను,సురేష్ పాల్గొన్నారు.

## గీత సంఘాన్ని స్థాపించిన మహనీయుడు భిక్షం

*కురవి,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:*



గీత పనివారి హక్కుల సాధన కోసం సంఘాన్ని స్థాపించి అనేక హక్కులను సాదించిన కార్య సాధకుడు ధర్మబిక్షం అని గీత సంఘం రాష్ట్రకార్యదర్శి పొగుల శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి కొనియాడారు. బుధవారం ధర్మబిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గీత పనివాళ్లు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సంఘాన్ని స్థాపించిన మహనీయుడు అన్నారు. గౌడకులస్థులను ఏకంచేసి అనేక హక్కులను సాదించినపెట్టిన వారి స్ఫూర్తితో గీత కార్మికులు ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు దొంతు రాంమూర్తి, మండల అధ్యక్షుడు బండారి రమేష్, గడ్డం బాబు, జెర్రిపోతుల రంగన్న,గోలి రాజన్న,అనిల్,నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలి



*మహబూబాబాద్‌రూరల్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త*
:ఈ ఆర్థికసంవత్సరంలో టోకెన్ నెంబర్ పడి ఈ కుబెర్ పూర్తి అయిన బిల్లులన్ని ఇదే ఆర్థికసంవత్సరంలో చెల్లించాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సైదుల్‌పాషా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలాష్టి రమేష్, ఎస్‌కె మీరా, కొండ్లె రమేష్, జి.వెంకట్రాంనర్సయ్య, వై.యాకయ్య, యాదగిరి, జవహర్‌లాల్, ఎస్ వెంకటేశ్వర్లు, కె.వెంకటేశ ్వర్లు, బి.శ్రీనివాస్,టి.శ్రీనివాస్, జి.వీరభద్రం,బి.సర్దార్,ఆర్.ప్రవీణ్ పాల్గొన్నారు.

## హెల్త్ ఎడ్యుకేటర్స్, మీడియా ఆఫిసర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ



*మహబూబాబాద్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:*
తెలంగాణ హెల్త్ ఎడ్యుకేటర్స్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీని బుధవారం జిల్లా వైద్యాధికారి హరిష్‌రాజు ఆవిష్కరించారు. డైరీ చాలా ఉపయోగకరం అని, హెల్త్‌కు సంబందించిన ఇండికెటర్స్ అన్ని చేర్చడం జరిగిందని, ఆరోగ్య కార్యక్రమాలు, వాటి విదివిదానాలు చేర్చడం జరిగిందని ఆరోగ్యఫీల్డ్ స్టాఫ్ అందరికి చాలా ఉపయోగపడుతుందని అన్నారు. కంటివెలుగు కార్యాక్రమాన్ని వందంరోజులలో అవగాహన కల్పించి అందరికి కంటి పరీక్షలు చేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి డియం అండ్ హెచ్‌వో అంబరీష, ప్రొగ్రాం ఆఫీసర్ సుధీర్‌రెడ్డి, కె.వి రాజు, రవికుమార్, రుక్ముద్దిన్, పురుషోత్తం, మహేందర్‌రెడ్డి,గోపి,కృష్ణార్జునరావ్ పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## భారత రాజ్యాంగాన్ని బలపర్చాలి



*మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:*
మనషుల మద్య విబేదాలు సృష్టించి ఐక్యతపై దెబ్బతీస్తూ అంతరాలను సృష్టించే మనువాద శాస్త్రం భారతీయ భిన్నత్వంలో ఏకత్వం అనే నానుడికి విఘాతం కల్గిస్తుందని కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి దుడ్డెల రాంమూర్తి అన్నారు. బుధవారం అంబేద్కర్ సెంటర్‌లో మనువాద గ్రంథాన్ని నిషేదించాలంటూ భారత రాజ్యాంగాన్ని బలపర్చాలని సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చాతుర్వర్ణం వ్యవస్థను బలపరుస్తూ మనువాద గ్రంథాన్ని అమలుచేయడం సిగ్గుచేటని, మనువాద గ్రంథాన్ని ఆవిష్కరించే కార్యక్రమాన్ని పాలకులు తక్షణమే విరమించుకో వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు యనమల కిరణ్, మందుల మహేందర్, మచ్చ వెంకటేశ్వర్లు, శేషం బిక్షం, బెజ్జం ఐల య్య, పులి రాజేష్, నాగెల్లి సురేష్, చేపూరిగణేష్,మల్లన్న పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తా



*దంతాలపల్లి,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:*
ఈ ప్రాంతంలోని గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తానని డోర్నకల్ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ అన్నారు. బుధవారం మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామంలో ఒ ఫంక్షన్‌హాల్‌ను ప్రారంభించిన పడమటిగూడెం నుండి కుమ్మరికుంట్ల వెళ్లే రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరి అయ్యాయని తెలిపారు. బీరిశెట్టిగూడెం నుండి రేపోని గ్రామ మార్గమద్యలో ఉన్న కెనాల్ కాలువపై బ్రిడ్జిని నిర్మించేందుకు నిధులు మంజూరి చేయడం జరిగిందన్నారు. పడమటిగూడెం నుండి వాల్యతండ, నర్సింహులపేట మండలానికి వెళ్లే ప్రాంతానికి రోడ్డు మంజూరైందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామీణ తండాలల్లో రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఒలాద్రి ఉమ, ఎంపిటిసి రమణారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,పొద్దుటూరి అశోక్ పాల్గొన్నారు.

## సబ్‌సెంటర్‌లలో వైద్యసిబ్బంది అందుబాటులో ఉండాలి

*దంతాలపల్లి,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:*
ప్రజలకు వైద్యసేవలందించేందుకు మండలంలోని వివిధ సబ్‌సెంటర్‌లలో వైద్యఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని మండల వైద్యాధికారి బాద చైతన్య అన్నారు. బుధవారంప్రాథమిక వైద్యఆరోగ్యకేంద్రంలో ఆమె మాట్లాడుతూ.. చిన్నపిల్లల మొదులుకొని టిబి రోగుల వరకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. కంటివెలుగు కార్యక్రమంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన సామాగ్రిని పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యఆరోగ్య సిబ్బంది కళావతి,సుభద్ర,సరిత,చలపతి,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

*మహబూబాబాద్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:*
జిల్లాలో ఔట్‌సోర్సింగ్ పద్దతిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వివిద పోస్టులకు ధరఖాస్తు కోరుతున్నట్లు జిల్లా వైద్య అధికారి బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ధరఖాస్తుదారులు ఈ నెల 15నుండి 20వ తేదీ వరకు ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. పిడియాట్రిషన్‌న-1,డెంటల్‌మెడికల్ ఆఫిసర్-1 ,సైకాలజిస్ట్-1, స్టాఫ్‌నర్స్-1, ఫిజియోథెరపిస్-ట్1,ఆడియాలజిస్-1, ఆప్టోమెట్రిస్-1,ఎర్లీ ఇంటర్వెనిషనిస్ట్ కమ్ స్పెషల్ ఎడ్యుకేటర్-1,సోషల్ వర్కర్-1, లాబ్‌టెక్నిషన్-1,డిఐఈసి మెనేజర్-1,డెంటల్‌టెక్నిషన్-1 పోస్టులకధరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

## నేడు మందుల పిచికారిపై సదస్సు

**కురవి,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:**మండలంలోని నేరడ గ్రామంలో మిర్చి,వరి రైతులకు డ్రోన్ సహాయంతో మందుల పిచికారిపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సౌత్ ఈస్ట్ ఆసియాసంస్థ, ఉద్యానవనశాఖ కెవికె మల్యాల వారు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# సేవాలాల్ జిల్లాగా నామకరణం చేయాలి

నెల్లికుదురు, ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త)



భారతదేశంలోనే గిరిజనులు అత్యధికంగా ఉన్న జిల్లా మహబూబాబాద్ జిల్లా ఐనందున గిరిజనుల ఆరాధ్యదైవమైన సేవాలాల్ పేరుతో మహబూబాబాద్ జిల్లాకు ప్రభుత్వం సేవాలాల్ జిల్లాగా నామకరణం చేయాలని ఎల్ఎచ్‌పిఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు బెల్లయ్య నాయక్,వ్యవస్థాపక సభ్యులు, మహబూబాద్ పట్టణ మాజీ సర్పంచ్ గుగులోతు నెహ్రూనాయక్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ 274 జయంతి వేడకను వివిధ మండలాల గిరిజన, గిరిజనేతర నేతలతో కలిసి ఎచ్ఎచ్‌పిఎస్ మండల అధ్యక్షులు వీరన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ......ఈ సమస్త జీవకోటికి మాతృరూపం (తల్లిగా) వెలిసిన అమ్మభవాని గురించి అమ్మను పూజించాలని, కానీ ఫలితం ఆశించోద్దని బంజారాలకు భోదించాడన్నారు. సంత్‌సేవాలాల్ మహరాజ్ హింస పాపమని, దూపమానం శాపమని హితవు పలికి బంజార జాతికేకాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శప్రాయుడైయ్యారన్నారు. సేవాలాల్ మహరాజ్ ఆనాడు బంజార జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్దాంతానికి పునాది వేసి ఆచరించి చూపాడన్నారు. నాటి సేవాలాల్ మహరాజ్ భోదనలు నేటికి ఏనాటికైనా బంజార గౌరవ అభివృద్దికి పురోగమిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు భరత్ చందర్‌రెడ్డి, డాక్టర్ మురళినాయక్, ఎడెళ్ళ యాదవరెడ్డి, హరినాయక్,ఓబిసి జిల్లా అధ్యక్షులు మేఖల వీరన్న, దస్రూ నాయక్,ఎంపిటీసి ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య, మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు, మాజీ జడ్పిటీసి జన్నారెడ్డి వెంకటేశ్వర్లు, జెలుకర యాలాద్రి,బీమా నాయక్,గుగులోతు శంకర్, బాలాజీ నాయక్, నారాయణ నాయక్, లింగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.




### నర్సింహులపేటలో..

నర్సింహులపేట ః బంజారాల ఆరాధ్యదైవం శ్రీసంతు సేవాలాల్ మహారాజ్‌ని గోపాతండ సర్పంచ్ ఆజ్మీర లక్ష్మివంశీనాయక్ అన్నారు. బుధవారం మండలంలోని గోపాతండలో సర్పంచ్ ఆధ్వర్యంలో సేవాలాల్ 274వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆజ్మీర రాజేందర్, మండల ఎస్టీసెల్ అధ్యక్షులు వంశీనాయక్, పంచాయతీ కార్యదర్శి రబ్బాని, పాఠశాల ఎచ్ఎం చంద్రకళ, అంగన్‌వాడీలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్‌ను ఢీకొన్న బస్సు..

రేగొండ, ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త)



భూపాలపల్లి-పరకాల ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రాంగ్‌రూట్‌లో వచ్చిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ టిప్పర్‌ను ఢీకొట్టాడు. ఈఘటనలో బస్సు డ్రైవర్, టిప్పర్ డ్రైవర్‌తో పాటు క్లీనర్, బస్సులో ఉన్న 20 మంది ప్రయాణీకులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను దగ్గరలోని హాస్పిటల్‌కు తరలించారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. రాంగ్‌రూట్‌లో రావడంతో ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను ఢీకొట్టిందని తెలిపారు. ఈఘనటలో టిప్పర్ వెనుక వస్తున్న ఓకారు కూడా ధ్వంసమైంది. అందేలో ప్రయాణిస్తున్న నలుగురు వెంటనే కారు నుండి దిగిపోవడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు.

## బాధిత, మృతుల కుటుంబాలకు ఎమ్మెల్సీ సిరికొండ పరామర్శ

చిట్యాల, ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త)



మండలంలోని పలు గ్రామాల్లో అనారోగ్యం భారిన పడిన బాధితులను, మృతుల కుటుంబాలను బుధవారం ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి పరామర్శించి ఓదార్చారు. వారివెంట బిఆర్ఎస్ నాయకులు దొడ్డే శంకరయ్య, జన్నె యుగంధర్, జాలిగాపు కిష్టయ్య, గుజ్జా భీమావు, గొడుదు విజేందర్, తొట్ల ఐలయ్య, ఎంపిటీసీ కట్టకోల రమేష్, మంద నాగరాజు, ముసాపురి రవీందర్, కుమారస్వామి, కోడెల రాజమల్లు, ఉప్పుల కిరణ్, రాయిని శ్రీకాంత్, కిరణ్, వేణువంక శ్రీదేవి, ఈర్ల మల్లక్క, అజ్మీర రవీందర్, అజ్మీర కిరణ్ నాయక్, చిన్నాల రమేష్ పాల్గొన్నారు.

## అర్హులైన రైతులందరికీ పట్టాలు పంపిణీ చేస్తాం

చిట్యాల, ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త)



మండలంలోని వరికోలుపల్లి గ్రామ శివారు రెవెన్యూ స్థలంలో పంటలు సాగు చేసుకుంటున్న అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాసుపుస్తకాలు అందజేయడం జరుగుతుందని తాసీల్దార్ సమ్మయ్య, జడ్పీటీసీ గొర్రె సాగర్‌లు రైతులకు హమీ ఇచ్చారు. ఈమేరకు మండలంలోని నైన్‌పాక గ్రామంలోని రైతు వేదికలో సర్పంచ్ తొట్ల లక్ష్మీ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా తాసీల్దార్, జడ్పీటీసీలు హజరై మాట్లాడారు. గ్రామ శివారులోని 440సర్వే నంబరన రెవెన్యూ స్థలంలో దశాబ్దాల కాలంగా రైతులు పంటలు సాగు చేసుకుంటున్నట్లు చెప్పారు. భూములపై గత కొంతకాలంగా గందగోళ పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం సర్వే జరుగుతుందని, పూర్తి స్థాయి సర్వే అనంతరం అర్హులైన రైతులకు పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని, రైతులెవరు అధైర్యపడొద్దని తెలిపారు. సమావేశంలో వరికోలుపల్లి సర్పంచ్ పెండ్యం సాంబమూర్తి, ఎంపిటీసీ కట్టెకోళ్ల రమేష్, ఆర్ఐ రాజు, సర్వేయర్ హరీష్, రైతులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

### -సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్

గణపురం, ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ తెలిపారు. మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించి కండ్ల జోడ్లను అందజేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ అనూష, రచన, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## క్రీడాకారిణికి ఆర్థిక చేయూత

నెల్లికుదురు, ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త)



మండల కేంద్రానికి డొనికెన రమేష్ దంపతుల కుమార్తె డొనికెన జిహ్నవి షూటింగ్‌బాల్ గేమ్‌లో ఇంటర్నేషనల్‌కు ఎంపికై,ప్రస్తుతం ఇటీవల జరిగిన ఇంటర్నేషనల్ షూటింగ్‌బాల్ గేమ్‌లో రాణించిన నిరుపేద కుటుంబానికి చెందిన డొనికెన జిహ్నవికి మానుకోట మాజీ జడ్పిటీసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు మేఖల వీరన్న, మౌనేందర్,సలుగు పూర్ణచందర్, వరిపెల్లి పూర్ణచందర్, తూళ్ళ ప్రణయ్, చట్ల యాకయ్య, మద్ది రాజేష్, కోల ఎల్లయ్య, గుగులోతు నరేష్, ఆకుల కొంరెల్లి, శేరు వెంకటమల్లు తదితరులు పాల్గొన్నారు.

## మండలి డిప్యూటి చైర్మన్‌కు ఎంఎల్ఎ శుభాకాంక్షలు

భూపాలపల్లి, ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త)

శాసనమండలి డిప్యూటి చైర్మన్‌గా ఎన్నికైన బండ ప్రకాష్‌ను బుధవారం భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. వరంగల్ జిల్లా వాసీ అయిన బండ ప్రకాష్‌ను గుర్తించి మండలి డిప్యూటి చైర్మన్‌గా నియమించినందున సీఎం కేసిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బండ ప్రకాష్ ఆత్మీయ సన్మాన సభకు మండల ముదిరాజ్ నాయకులు

గణపురం, ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త)



శాసన మండలి వైస్ చైర్మన్‌గా ఎన్నికైన మొట్టమొదటి సారిగా వరంగల్‌కు హాజరైన శాసన మండలి వైస్ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్‌ను మండల ముదిరాజ్ నాయకులు స్వాగతం పలికి, పుష్పగుచ్ఛం అందజేసి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ మహసభ మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు చాద కిష్టస్వామి, ఉపసర్పంచ్ ఆకుల తిరుపతి, ధర్మరావుపేట ఛైర్మన్ ఆకుల రాజయ్య, జోదు ప్రదీప్ ముదిరాజ్, మాల రమేష్, మాలవేణి వేణు తదతరులు పాల్గొన్నారు.

## ఆలయానికి ఎలక్ట్రానిక్‌నరాజామేళ తాళం వితరణ

గణపురం, ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త)

మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర అభయాంజనేయస్వామి ఆలయానికి ఎలక్ట్రానిక్ రాజమేళ తాళంను భూపాలపల్లి మండలం ఆజంనగర్ గ్రామానికి చెందిన నల్ల ఇందిర సుఖేందర్ రెడ్డి, నిహారిక రెడ్డి ఆలయ అర్చకులు రాజకుమార్‌కు అందజేశారు. ఆలయానికి రాజమేళ తాళం అందజేసిన వారికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏడెల్లి శోభ మల్లారెడ్డి, రామిడి కోమల దేవి, ఏడెల్లి బక్కిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు నాడు రక్తదాన శిబిరం

**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**

**ఘనంగా జెడ్పీకోప్షన్ సభ్యుడి జన్మదిన వేడుక**



**గూడూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

ప్రస్తుత గూడూరు జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు, మాజీ జెడ్పీటీసి సభ్యుడు ఎండి కాసిం జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు కాసిం యువసేన, టిఆర్ఎస్‌పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో ఆయన నివాసగృహం వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు. కేక్‌లు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో పాటు మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కూడా జన్మదినవేడుకలకు హాజరై కాసింకు శుభాకాంక్షలు తెలిపారు. రక్తదాన శిబిరంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువకులు 102 మంది రక్తదానం చేసారు. ఇదిలా ఉండగా అదేరోజు రాత్రి గూడూరు ఎస్సీ కాలనీలో కూడా కాసిం సమక్షంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. తన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన అభిమానులు, పార్టీ శ్రేణులకు కాసిం ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.




## ఎంపిపికి పితృ వియోగం

**పలువురి పరామర్శ**

**గూడూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**



గూడూరు ఎంపిపి బానోతు సుజాతమోతీలాల్ పితృ వియోగానికి గురయ్యారు. మండలంలోని బొల్లెపెల్లి గ్రామానికి చెందిన ఎంపిపి త ండ్రి గుగులోతు ఈర్యానాయక్ (65) అనారోగ్యంతో భాధ పడుతూ బుధవారం మృతి చెందారు. దీంతో ఎంపిపి కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ఈర్యనాయక్ మృతి వార్త తెలుసుకున్న పలువురు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు బొల్లెపెల్లి గ్రామానికి వెళ్లి ఎంపిపి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈర్యనాయక్ భౌతిక కాయాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించారు. కాగా గురువారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గూడూరు పిఏసిఎస్ ఛైర్మన్ చల్లా లింగారెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముక్కాలక్ష్మణ్‌రావులతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు ఎంపిపిని పరామర్శించిన వారిలో ఉన్నారు.

## గూడూరులో ఇజిఎస్ సామాజిక తనిఖీ

**గూడూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

గూడూరు మండలంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం (ఎంఎన్ఆర్ఇజిఎస్) కింద చేపట్టిన పనులపై సామాజిక తనిఖి ప్రక్రియ ప్రారంభమైంది. కోవిడ్ నేపథ్యంలో మూడు సంవత్సరాలుగా సమాజిక తనిఖీలకు బ్రేక్ పడగా మళ్లీ ప్రభుత్వం తాజాగా దీనిని తెరపైకి తెచ్చింది. ఇందులో భాగంగా మండలంలోని 39 గ్రామపంచాయతీల పరిధిలో మూడెళ్ల పాటు ఇజిఎస్ పథకం క్రింద అమలు చేసిన పనులను, కూలీల చెల్లింపు వివరాలను సామాజిక తనిఖీలో పరిశీలించనున్నారు. పంచాయతీల వారీగా వివరాలు సేకరించి గ్రామసభల ముందు ఉంచనున్నారు. మండలంలో 2019-20 ఆర్థిక సంవత్సరం నుండి 2021-22 ఆర్థిక సంవత్సరం వరకు ఈ పథకం కింద ఖర్చు చేసినట్లుగా చెపుతున్న రూ.20 కోట్ల వ్యయంపై ఈ సమాజిక తనిఖీ చేపట్టనున్నట్లు తెలిసింది. సామాజిక తనిఖీ నిర్వహణ కొరకు 20 బృందాలు మండలానికి కేటాయించారని, ఈ బృందాలు వారికి కేటాయించిన గ్రామాలకు వెళ్లి తమ పనులు ప్రారంభించారని ఇంచార్జి ఎపిఓ బన్సీలాల్ తెలిపారు. మండల ఓపెన్ ఫోరం తేదీ నిర్ధారణ ఇంకా జరగలేదని, ఎస్ఆర్‌పిలు ఇంకా తమ కార్యక్రమ షెడ్యూల్‌ను అందజేయలేదని తెలిపారు. మండలంలో నెల రోజుల పాటు ఇజిఎస్ సామాజిక తనిఖీ ప్రక్రియ కొనసాగే అవకాశం ఉందని తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సీతక్క

**ములుగు రూరల్ ప్రభాతవార్త:**



ములుగు మండలంలోని దేవగిరిపట్నం గ్రామానికి చెందిన తుమ్మ బాలశివరెడ్డి మరణించగా ములుగు ఎమ్మెల్యే సీతక్క బూర గణేష్, తేజవత్‌రాజుకుమార్‌లు వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఇటీవలే మరణించిన వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండీ చాంధ్ పాషా, సర్పంచులు ఇన్నారెడ్డి, ఎండీ అహ్మద్‌పాషా, కిసాన్ కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి చిట్టి లక్ష్మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సమ్మయ్య, మొగిలి అక్షిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టైలరింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**గూడూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

మహిళా రైతులకు టైలరింగ్, ఎం బ్రాయిడరీ వర్క్‌లో నైపుణ్యత కొరకు ఇచ్చిన శిక్షణను సద్వ నియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఛత్రునాయక్ కోరారు. గూడూరు, కొత్తగూడ మండలాలకు చెందిన గిరిజన మహిళా రైతులకు టైలరింగ్, ఎంబ్రాయిడరీ వృత్తిలో నైపుణ్యం కల్పించేందుకు మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గూడూరు రైతు వేదిక భవనంలో మూడు రోజుల పాటు నిర్వహించిన శిబిరం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ శిబిరంలో 30 మంది మహిళలు టైలరింగ్, ఎంబ్రాయిడరీ శిక్షణ పొందారు. ట్రైబల్ సబ్‌ప్లాన్ కార్యక్రమాలలో భాగంగా కుట్టు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఇంకా పూర్తి స్థాయిలో శిక్షణ




ఇవ్వడానికి కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాలతి, శాస్త్రవేత్త రాంబాబు, ఎఓ రాకేష్, యూనియన్‌బ్యాంక్ మేనేజర్ బన్సీలాల్, ఎఇఓలు పాల్గొన్నారు.

**వరిక్షేత్రాల సందర్శన:**

జిల్లా వ్యవసాయాధికారి ఛత్రునాయక్, కెవికె కోఆర్డినేటర్ మాలతిల ఆధ్వర్యంలో బుధవారం గూడూరు శివారులోని వరి పొలాలను సందర్శించారు. వరి పంటపై ఆశిస్తున్న కాండం తొలుచు పురుగు, మొగి పురుగు నివారణకు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా చదునుగా ఉండేట్లు చేసుకోవాలన్నారు. నిల్వ ఉన్న నీరు మురుగు నీరుగా మారి మొక్కలకు ఆక్సిజన్ అందకుండా పోతుందన్నారు. మొక్కలకు రోగ నిరోధకశక్తిని అందించేందుకు దుక్కిమందు, యూరియాతో పొటాష్ ఎరువును కలిపి వాడాలన్నారు. వేరుకుళ్ల తెగులు నివారణకు తగిన జాగ్రత్తలు పాటించాలని, జింకులోపాన్ని గుర్తించి దాని నివారణకు చర్యలు చేపట్టాలని వీరు రైతులను కోరారు.

# ఆదివాసీలకు చేపల చెరువులపై హక్కు కల్పించాలి



**గూడూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

ఏజెన్సీ, మైదాన ప్రాంత గిరిజన గ్రామాల్లో గల చేపల చెరువులపై ఆదివాసీలకే హకు ్కలను కల్పించాలని రాష్ట్ర ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసినట్లు తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వర్‌రావు తెలిపారు. ఈమేరకు మత్స్యశాక కమీషనర్, గిరిజన సంక్షేమశాఖ కమీషనర్లను కలిసి వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీ మత్స్యకారులకు అన్యాయం జరుగుతున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 98 జిఓను సవరించి ఆదివాసీ మత్స్యకారులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను కోరినట్లు ఆయన తెలిపారు. గత సంవత్సరం వరకు గిరిజన ప్రాంతాల్లోని చేపల చెరువుల్లో ఆదివాసీలే చేపలు పట్టుకునే వారని, ఈ మధ్యకాలంలో నాన్‌షెడ్యూల్ గ్రామాల్లో ముదిరాజ్‌లకు చేపలు పట్టుకునే హక్కును కల్పించారని, ఇది గిరిజనుల హక్కులను కాలరాసే విధంగా ఉందని నాగేశ్వర్‌రావు ఆరోపించారు.

# జంగాలపల్లిలో సేవాలాల్ జయంతి



**గంగారం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

మండలంలోని జంగాలపల్లి గ్రామంలో బుధవారం లంబాడ గిరిజనుల ఆరాధ్య దైవం సంత్‌శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భోగ్‌బండారో ద్వారా నైవేధ్యాలు సమర్పించారు. సేవాలాల్ మహారాజ్ సమాజ శ్రేయస్సు కొరకు చూపించిన మార్గం ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్‌నాయక్, జెడ్పీటీసి ఈసం రమ, వైస్‌ఎంపిపి ముడిగ వీరభద్ర, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య, సర్పంచ్ ఇస్లావత్ బాలాజీ, చైర్మన్ రవి, బోడ శంకర్, సీతారాం, పూజారి తావుర్య తదితరులు పాల్గొన్నారు.

# దాహార్తి కోసం వెళ్లి పాడి ఆవు మృతి

**నల్లబెల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**



దాహార్తిని తీర్చుకోవడానికి సమీప వాగులోకి వెళ్లిన పాడి ఆవు ప్రమాధవశాత్తు మెడకు ఉన్న తాడు ఉరిగా పడి మృతిచెందిన సంఘటన మండలంలోని హర్షనపల్లి గ్రామంలో బుదవారం చోటుచేసుకుంది. బాదితుని కథనం ప్రకారం గ్రామానికి చెందిన బూజగుండ్ల చిన్న నర్సయ్య అనే రైతు రోజు వారి కార్యక్రమంలో భాగంగా తన వ్యవసాయ పనుల నిమిత్తం పనులు చేసుకుంటున్న తరుణంలో సమీపాన ఉన్న పచ్చిక బయళ్లలో ఈ పాడి ఆవును మేత కోసం వెళ్లాడు. ఈ క్రమంలో మేత మేసిన ఆవు సమీపాన ఉన్న వాగులో దాహార్తి తీర్చుకోవడానికి వెళ్లడంతో ఆవు మెడకు ఉన్న తాడు కాలుకు తట్టుకోవడంతో ప్రమాధవశాత్తు ఉరిపడి అక్కడికక్కడే మృతిచెందారు. ఈ సంఘటనను గమణించిన అటువైపుగా వెళ్లే రైతులు బాదిత రైతుకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న బాదిత రైతు దంపతులు కన్నీటి పర్యాంతమయ్యారు. పాడి ఆవునే నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న తమకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని బాదిత కుటుంబం కోరింది.

# యజ్ఞంలా కోటిగోటి తలంబ్రాల తయారీ

## శ్రీసీతారాముల కళ్యాణం కోసం భక్తుల తయారీ

## రెండు రాష్ట్రాల్లో భక్తుల సేకరణ

### కళ్యాణం కోసం తలంబ్రాలు తయారు చేస్తున్న భక్తులు







భూపాలపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కోటి గోటి తలంబ్రాల తయారిని శ్రీరామ భక్తులు యజ్ఞంలా తయారు చేస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి మండలం, గణపురం మండలంకు చెందిన భక్తులు ఈ కార్యక్రమంను చేపట్టారు. గణపురం మండలం చెల్పూర్ కేటీపీపీలోని శ్రీరామదాసు భక్త మండలి ఆధ్వర్యంలో కోటి గోటి తలంబ్రాల సేకరణ కార్యక్రమం యజ్ఞంలా చేపట్టారు. భక్తమండలికి చెందిన ప్రతినిధులు, కార్యకర్తల ఆలోచనల మేరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాలకు చెందిన భక్తుల నుండి తలంబ్రాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. వేలాది మంది ఈ కోటి గోటి తలంబ్రాల కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. శ్రీసీతారాముల కళ్యాణం కోసం వందలాది మంది భక్తులు తమ చేతి గోటితో తయారు చేసిన తలంబ్రాలను పంపించుటకు తగు ఏర్పాట్లు చేస్తున్నారు. కోటి గోటి తలంబ్రాలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఇంటిలోని వారంతా నియమ నిష్టలతో తయారు చేస్తున్నారు. వచ్చే నెలలో భద్రాచలం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అత్యంత కన్నుల పండువగా జరగనున్న నేపథ్యంలో అట్టి సీతారాముల కళ్యాణం సందర్భంగా తాము స్వయంగా తయారు చేసిన కోటి గోటి తలంబ్రాలు వినియోగించనుండటం పట్ల పలువురు భక్తులు తమ సంతోషంను వ్యక్తం చేస్తున్నారు. తలంబ్రాల తయారీ ఒ యజ్ఞంలా తయారు చేయటం జరుగుతున్నది. తయారు చేసిన తలంబ్రాలను జిల్లాలోని పలు చోట్ల పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భద్రాచలంకు పంపించనున్నారు. గణపురం మండలంలోని రామాలయం, భూపాలపల్లి మండలంలోని గోర్లవీడు గ్రామంలోని రామమందిరంలో గోటితో తయారు చేసిన తలంబ్రాలకు పూజలు నిర్వహించిన అనంతరం పంపించుటకు ఏర్పాట్లు చేశారు. శ్రీరామనవమి పర్వదినంను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ శ్రీరామదాసు భక్త మండలి ఆధ్వర్యంలో కోటి గోటి తలంబ్రాల సేకరణ కార్యక్రమం యజ్ఞంలా చేపట్టారు.

### తలంబ్రాల కోసం ప్రత్యేక సాగు.....

శ్రీరామదాసు భక్త మండలి కన్వీనర్ రాందాసు తిరుపతి తన స్వంత పోలంలో పూజలు నిర్వహించిన అనంతరం వడ్లను అలికి పొట్టకు వచ్చే వరకు మూడు సార్లు భక్తి శ్రద్ధలతో పూజలు చేసి పొట్ట దశలో శ్రీమంతం చేసి కోత టైములో కోసి భద్రాచలం రాముల వారి సన్నిధికి తీసుకుపోయి పూజలు నిర్వహించిన అనంతరం చెల్పూర్‌లో పూజలు చేశారు. అక్కడి నుండి భక్తులకు పోస్టు, కోరియర్, ఇతర మార్గాల ద్వారా తలంబ్రాలను తయారు చేసేందు కోసం పంపించటం జరిగింది ఈ కోటిగోటి తలంబ్రాలను తయారు చేసే రామభక్తులు ఉపవాస దీక్షతో పాటు ఎంతో భక్తి శ్రద్దలతో పాల్గొంటున్నారు. చెల్పూర్‌కు చెందిన శ్రీరామదాసు భక్త మండలి ఆధ్వర్యంలో 116 కిలోల వడ్లను తలంబ్రాలను తయారు చేసే కార్యక్రమంకు శ్రీకారం చుట్టారు.

### -అత్యంత భక్తి శ్రద్దలతో.... రాందాసు తిరుపతి దంపతులు, చెల్పూర్...

పవిత్ర క్షేత్రం అయిన భద్రాచలం శ్రీరాముల వారి కళ్యాణ మహోత్సవం 2023లో జరగనుండగా కోటి తలంబ్రాలను తీసుకెళ్లాలనే సంకల్పంతో శ్రీరామనామ స్మరణతో కోటి బియ్యం గింజలను 116 కిలోల గోటి తలంబ్రాలుగా తయారు చేయటం జరుగుతున్నది. శ్రీరాముని కళ్యాణ మహోత్సవం సందర్భంగా తలంబ్రాల కోసం స్వయంగా నాటువేసి పండించిన వడ్లను శ్రీరాముడు సని న్నిదిలో పూజలు జరిపించిన అనంతరం ఆయా నివాస గృహాల్లో పొట్టు తీసి తలంబ్రాలను సిద్ధం చేస్తున్నట్లు శ్రీరామదాసు భక్త మండలి ప్రతినిధి రాందాసు తిరుపతి వెల్లడించారు. పలు ప్రాంతాల్లో రామ భక్తులు యజ్ఞంలా తలంబ్రాలను తయారు చేస్తున్నారని, కోటి గోటి తలంబ్రాల ప్రక్రియ పూర్తయిన వెంటనే పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కళ్యాణం నిమిత్తం భద్రాచలం వెళ్లి అందజేస్తామని వెల్లడించారు.



# గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్‌మహారాజ్

## -జిల్లా కలెక్టర్ కె.శశాంక

మహబూబాబాద్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:



గిరిజనుల ఆరాధ్యదైవం సంత్‌సేవాలాల్ మహారాజ్ అని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. సంత్‌సేవాలాల్ మహారాజ్ 284వ జయంతిని పురస్కరించుకొని బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 283సంవత్సరాల నుండి ఒ వ్యక్తి జయంతిని క్రమంతప్పకుండా నిర్వహిస్తున్నామంటే ఆ వ్యక్తి ఎలాంటి వారో గుర్తుచేసుకోవాలన్నారు. ఒక ఊరి నుండి మరోక ఊరుకు బంజారాజాతి ఊర్లు వలస వెళ్లే పరిస్థితుల్లో వారి జీవన శైలిని క్రమపద్దతిలో పెట్టిన మహోన్నత వ్యక్తి శ్రీ సంత్‌సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. ఆయన జీవిత సారంశాన్ని ఇతరులకు తెలియజెప్పాలని సూచించారు.జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శరత్‌చంద్రపవర్ సేవాలాల్‌మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విలువల కోసం తపించే మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ 284వ జయంతి వేడుకలు

## ముఖ్యఅతిధిగా పాల్గొన్న కలెక్టర్ ఎస్.కృష్ణఆదిత్య





ములుగురూరల్ ప్రభాతవార్త:

ములుగు మండలంలోని దేవగిరిపట్నం గ్రామంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి కార్యక్రమాన్ని బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణఆదిత్య ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ.. బంజారాల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. బంజారాలు ప్రత్యేకమైన సంస్కృతి సాంప్రదాయాలు కలిగి ఉంటారని ఆయన పేర్కొన్నారు.

బంజారాలు సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ.. భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు. బంజారా ఆతి బిడ్డలు ఉన్నత చదువులు చదువుకుని సేవాలాల్ మహారాజ్ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దనసరి అనసూయ, జిల్లా గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవిందనాయక్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య, దేవాలయం పూజారి కిషన్ నాయక్, బంజారా సేవా సంఘం నాయకులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నీరా తాగిన వైఎస్.షర్మిల..!

## పాదయాత్రలో ఆసక్తికర సన్నివేశం



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ప్రజాప్రస్థానం పేరుతో పాదయాత్ర కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే.. ఈ పాదయాత్రలో ప్రజాసమస్యలు తెలుసుకుంటు ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో ఆమె పాదయాత్ర సాగుతోంది... ఈసందర్భంగా బుధవారం వైఎస్.షర్మిల పాదయాత్రలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. పాదయాత్ర కొనసాగిస్తున్న వైఎస్. షర్మిల పాలకుర్తి నియోజకవర్గంలోని లక్ష్మీనారాయణపురం స్టేజీవద్ద కల్లుగీత కార్మికుడి కోరిక మేరకు షర్మిల నీరా రుచి చూశారు. కల్లుతాగడం తనకు అలవాటు లేదని, కానీ గీత కారికుడి కోరిక మేరకు కొద్దిగా రుచి చూసినట్లు షర్మిల తెలిపారు. అనంతరం గీతకార్మికుడితో కాసేపు మాట్లాడిన షర్మిల వారి సమస్యలను తెలుసుకున్నారు. వైఎస్ఆర్ టీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కల్లుగీత కార్మికులకు పెద్దపీట వేస్తామని షర్మిల హామీ ఇచ్చారు. ఇక వైఎస్.షర్మిల నీరా రుచి చూసిన దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. పాదయాత్రలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న కష్టాలను తాను విన్నానని, వారి కష్టాలను చూస్తే బాధవేస్తుందన్నారు. అయితే ఈరోజు పాలకుర్తి నియోజకవర్గంలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిసడ పాదయాత్ర కూడా జరుగుతోంది. ఒకేరోజు నియోజకవర్గంలో ఇద్దరి నేతల పాదయాత్ర జరుగుతుండడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పాదయాత్ర దృశ్యాలను చూసేందుకు డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేయడంతోపాటు భారీగా మోహరించారు. ఎలాంటి గొడవలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.

# స్టోరి టెల్లింగ్ కాంపిటిషన్‌లో ధర్మకంచ విద్యార్థినికి రాష్ట్రస్థాయిలో తృతీయస్థానం




జనగామ, ఫిబ్రవరి15 ప్రభాతవార్త :

ఆంగ్ల భాషా ఉపాధ్యాయుల సంఘం అండ్ టీఎస్ ఎస్‌సిఇఆర్‌టి ఆధ్వర్యంలో ఈనెల 13న నిట్ వరంగల్‌లో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన స్టోరీ టెల్లింగ్ కాంపిటీషన్‌లో జనగామ పట్టణంలోని ధర్మకంచ పాఠశాల జడ్పీహెచ్ఎస్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థిని కె.ఐశ్వర్య రాష్ట్రస్థాయిలో తృతీయస్థానంలో నిలిచిందని పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఎం.నీరజ తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థినికి మార్గదర్శనం చేసిన ఆంగ్ల ఉపాధ్యాయురాలు బి.లక్ష్మీ, తుదిమెరుగులు దిద్దిన ఈఎల్‌టి ఎక్స్‌పర్ట్ కె.మారుతిప్రసాద్‌ను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈసందర్భంగా విద్యార్థినికి ప్రశంసాపత్రం, మెమోంటో, రూ.2వేల నగదు బహుమతిగా అందచేశారు.